## బషీరాబాద్‌కు ప్రభుత్వ జూనియర్ కళాశాల

### - ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**తాండూరు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంలోని బషీరాబాద్ మండలానికి ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంజూరు చేశారు. ఈ మేరకు విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. బషీరాబాద్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని అక్కడి ప్రజలు, విద్యార్థులు దశాబ్దాలుగా పాలకులను విజ్ఞప్తి చేస్తున్నారు. తాండూరు ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి చేసిన ప్రతిపాదనకు ప్రభుత్వం ఆమోదం తెలపడంతో విద్యాశాఖ బషీరాబాద్‌కు జూనియర్ కళాశాలను మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ నిర్ణయంపై మండల ప్రజలు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. బషీరాబాద్‌కు ప్రభుత్వ జూనియర్ కళాశాల సాధనకు కృషి చేసిన ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డికి కృజ్ఞతలు తెలిపారు. మరోవైపు బషీరాబాద్‌కు ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేసిన విద్యాశాఖ మంత్రి సబితారెడ్డికి ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## మద్యం మత్తులో భార్యను కాపురానికి తీసుకురావాలని డయల్ 100కు ఫోన్

**దౌల్తాబాద్, సెప్టెంబరు ప్రభాతవార్త:** మద్యం మత్తులో తన భార్యను కాపురానికి తీసుకురావాలంటూ దౌల్తాబాద్ మండల కేంద్రానికి చెందిన కిందింటి వరప్రసాద్ మంగళవారం డయల్ 100కు 5 సార్లు ఫోన్ చేసి పోలీసుల విధులకు ఆటంకం కలిగించడంతో అరెస్టు చేసినట్లు ఎస్సై రమేశ్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ డయల్ 100కు అత్యవసర సమయాల్లో మాత్రమే ఫోన్ చేయాలని, అకారణంగా ఫోన్ చేసి పోలీసుల విధులకు ఆటంకం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



డయల్ 100కు ఫోన్ చేసిన వ్యక్తితో మాట్లాడుతున్న ఎస్సై రమేశ్‌కుమార్

# ఆరోగ్య మహిళా పథకం దేశానికే ఆదర్శం

### -మంత్రి పట్నం మహేందర్ రెడ్డి

**పూడూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న ఆరోగ్య మహిళా పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల,గనులు భూగర్భ వనరుల శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం పూడూరు మండలం పరిధిలోని చెన్‌గోముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిగి ఎమ్మెల్యే మహేష్‌రెడ్డితో కలిసి మహిళా ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళా ఆరోగ్యానికి సిఎం కెసిఆర్ పెద్దపీఠ వేసి,రాష్ట్రంలో ఇప్పటి వరకు 372,వికారాబాద్ జిల్లాలో 7 మహిళా ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ కేంద్రాల ద్వారా ప్రతి మంగళవారం మహిళలకు వైద్యసేవలు అందించడం జరుగుతుందని వివరించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించిన మహిళలకు నాల్గు విడతలుగా మగ శిషువుకు రూ.12వేలు,ఆడ శిషువుకు 13వేల అందిస్తున్నామని తెలిపారు.2వేల 8వందల రూపాయల విలవతో కూడిన కెసిఆర్ కిట్లను జిల్లాలో ఇప్పటి వరకు43వేల 3వందల 20మందికి అందించడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుచుతున్న మహిళా ఆరోగ్య కేంద్రాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకువాలని ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి సూచించారు.చెన్‌గోముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు 24గంటలు సేవలు అందేలా చూడాలని ఎంపిపి మల్లేశం మంత్రికి దృష్టికి తెచ్చారు.ఇదే ఆసుపత్రిలో గత 30 ఏళ్లుగా స్వీపర్‌గా పని చేస్తున్న తనను పర్మినెంట్ చేయించాలని కోరుతూ డైలీవైజ్ వర్కర్ బి నర్సింలుగౌడ్ మంత్రికి విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి పల్వాన్ కుమార్,జడ్పిటిసి మేఘమాలగుప్తా,స్థానిక సర్పంచ్ మల్లిక, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ రాజేందర్‌రెడ్డి,పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అజారుద్దీన్,పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ నిరోష,పిఎసిఎస్ మాజీ చైర్మన్ నర్సింహ్మారెడ్డి,మండల సర్పంచుల సంఘం అద్యక్షుడు అనంతరెడ్డి,సర్పంలు,వినోద్‌గౌడ్,మండల బిఆర్‌ఎస్ పార్టీ అద్యక్షుడు మహిపాల్‌రెడ్డి,మండల బిఆర్‌ఎస్‌పార్టీ సీనియర్ నాయకులు ,లక్కం సత్యనారాయణ,సిహెచ్ నర్సింహ్మా,దయానంద్‌గౌడ్,పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



పూడూరు మండలం చెన్‌గోముల్‌లో మహిళా ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తున్న,మంత్రి మహేందర్ రెడ్డి,పక్కన ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి,ఎంపిపి మల్లేశం,తదితరులు



మహిళలతో మాట్లాడుతున్న మంత్రి మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి,తదితరులు

## అవుశాపూర్‌లో భూగర్భవంతెన నిర్మాణ పనులు పూర్తి చేయాలి

### -కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి సర్పంచ్ వినతి



కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డికి జాతీయ రహదారిపై భూగర్భవంతెన నిర్మాణ పనులు పూర్తి చేయించాలని కోరుతూ వినతి పత్రం అందజేస్తున్న అవుశాపూర్ సర్పంచ్ వై. కావేరి తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** అవుశాపూర్ వద్ద వరంగల్ జాతీయ రహదారిపై అసంపూర్తిగా నిలిచిపోయిన భూగర్భవంతెన నిర్మాణపనులు పూర్తి చేయించేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డికి గ్రామ సర్పంచ్ కావేరి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. మండలంలోని అవుశాపూర్‌లో మంగళవారం బీజేవైయం రాష్ట్ర స్థాయి పదాధికారుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డికి స్వాగతం పలికిన గ్రామ సర్పంచ్ వై. కావేరి, ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డిలు గ్రామ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. వరంగల్ రహదారిపై భూగర్భవంతెన నిర్మాణపనులు పూర్తి చేయడంతో పాటు రోడ్డుపై వీధి దీపాలు ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరినట్లు సర్పంచ్ పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో బీజేపీ నాయకులు ఏనుగు మచ్చేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించడంలో తెలంగాణ మొదటి స్థానం

### -ఎంపి జోగిన్‌పల్లి సంతోష్ రావు



**మొయినాబాద్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** గ్రీన్‌చాలెంజ్ అంటే రేపటి తరానికి మార్గదర్శకంగా నిలవాలని, పర్యావరణాన్ని పరిరక్షించడంలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని ఎంపి జోగిన్‌పల్లి సంతోష్ కుమార్ అన్నారు, గ్రీన్ చాలెంజ్‌లో భాగంగా మంగళవారం మొయినాబాద్ మండలంలోని ఇంటిగ్రేటెడ్ ఇంటలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీలో (ఐఐటిఎ) గ్రీన్‌చాలెంజ్‌లో భాగంగా పోలీసు ఉన్నతధికారులతో కలిసి ఎంపీ సంతోష్ కుమార్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రీన్ ఇండియా, గ్రీన్ చాలెంజ్ ప్రతి ఒక్కరు ఒక షరుతుగా తీసుకోని, మొక్కలు నాటి రేపటి తరానికి మంచి వాతావరణం కలిగిన భవిష్యత్‌ను ఇవ్వడం మనందరి బాధ్యత అని గుర్తుచేశారు, పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరు ఒక చాలెంజ్‌గా తీసుకోవాలన్నారు, తెలంగాణ రాష్ట్రం పర్యావరణాన్ని రక్షించడంలో తెలంగాణ ముందువరుసలో ఉందన్నారు, తెలంగాణ హరిత హారం కార్యాక్రమం తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుందని, అందులో భాగంగా రాష్టా వ్యాప్తంగా కోట్ల మొక్కలను నాటిందన్నారు, 8 సంవత్సరాల క్రీతం నాటిన మొక్కలు ఈ రోజు పెద్ద వృక్షాలుగా మారి మంచి ఫలాలను ఇస్తున్నాయని గుర్తుచేశారు, అకాడమీలో ఎక్కడ కాళిస్థలం ఉంటే అక్కడ మొక్కలను నాటి మంచి గ్రీనరిని ఏర్పాటుచేసుకోవాలని అధికారులకు తెలిపారు, గ్రీన్‌చాలెంజ్ నినాదానికి ప్రతి ఒక్కరు మద్దతుగా నిలుస్తున్నారని, ప్రతి పబ్లిక్, ప్రయివేట్ సంస్థలు ఇంకా చాలెంజ్‌గా ముందుకు రావాల్సిన అవసం ఎంతైనా ఉందని గుర్తుచేశారు, ఈ కార్యక్రమంలో పోలీసు ఉన్నతధికారులు, ఐపిఎస్. అనీల్ కుమార్, ఇక్బాల్, ఇతర తధితరులు పాల్గోన్నారు.

## అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

### -కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలి : ఎంపిపి



ఘట్‌కేసర్ మండల కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ టీచర్లకు మద్దతుగా నిరసన వ్యక్తం చేస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** అంగన్‌వాడీ ఉద్యోగులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగించాలని బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యులు-ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండల కార్యాలయం ముందు అంగన్‌వాడీ టీచర్లు చేపట్టిన నిరవధికసమ్మె రెండో రోజుకు చేరుకోగా ఎంపిపి సుదర్శన్‌రెడ్డి వచ్చి వారి సమ్మెకు మద్దతు ప్రకటించారు. అంగన్‌వాడీలో కలిసి దీక్షా శిభిరంలో కూర్చుని నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. మంత్రి మల్లారెడ్డి అంగన్‌వాడీల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆయనకు సమస్యలపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. అంగన్‌వాడీలకు విఏఓల విధులు అప్పగించవద్దని, ఎన్నికలు, ఇతర సర్వే పనులు వారికి ప్రభుత్వం విధించకూడదన్నారు. 30 సంవత్సరాలుగా సేవలు అందిస్తున్నా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం లేదని వారికి ఈఎస్‌ఐ, పెన్షన్, ఉద్యోగ భద్రత కలిప్సించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చినా రాష్ట్ర సర్కార్ వారి సంక్షేమానికి కృషి చేయడం లేదన్నారు. అంగన్‌వాడీ టీచర్లు నలుగురు చేసే పనులు ఒక్కరే చేస్తున్నారని, వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించేంత వరకు బిజెపి అండగా ఉంటుందని ఆందోళనను మరి ంత ఉధృతం చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో అవుషాపూర్ సర్పంచ్ ఏనుగు కావేరి మచ్చేంధం రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యురాలు-అంకుశాపూర్ ఎంపిటిసి కొమ్మిడి శోభారాణి, సీబీఎఫ్‌సీ సభ్యులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, వార్డుసభ్యులు కొలిచెలిమి మల్లేశ్, మున్సిపల్ బిజెపి ప్రధానకార్యదర్శి బొక్క రవీందర్‌రెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి ఎన్.సభిత, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## యాచారంలో ఏడుగురు గ్రామపంచాయతీ కార్యదర్శుల రెగ్యులరైజేషన్

**యాచారం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త**

యాచారం మండలంలో విధులు నిర్వహిస్తున్న ఏడుగురు జూనియర్ పంచాయితీ కార్యదర్శులను మంగళవారం శాశ్వత ఉద్యోగ ప్రాతిపదికన పంచాయితీ కార్యదర్శులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపిడివో విజయలక్ష్మి తెలిపారు. పదోన్నతి పొందిన వారిలో వీరమల్ల అశోక్, మైలారం అనిల్‌కుమార్‌రెడ్డి, పోలగోని నవ్యత, ఎన్. దీపిక, దబీకర్ వేణు, దోనాదుల అశోక్, దొనడ లావణ్యలు పదోన్నతులు పొందినట్లు పేర్కొన్నారు.

# వినాయక నిమజ్జన ఏర్పాట్లకు చర్యలు చేపట్టాలి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 12, ప్రభాతవార్త**

వినాయక నిమజ్జనంకు కోసం అన్ని రకాల ఏర్పాట్లను చేసేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ హాల్‌లో భాగ్యనగర్ ఉత్సవ కమిటీ సభ్యుల, జిల్లా సంబంధిత అధికారులతో వినాయక నిమజ్జన ఏర్పాట్ల సిద్ధం కోసం ఆయన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ వినాయక నిమజ్జనోత్సవాలకు సంబంధించి ఏర్పాట్లకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బంధీగ ప్రణాళికలతో వ్యవరించాలన్నారు. జిల్లా వ్యాప్తం 17చెరువులు ఉండగ అందులో గ్రేటర్ హైదరాబాద్ కింద 11చెరువులు (జిహెచ్‌ఎంసి) ఉన్నట్లు తెలిపారు. జిల్లా పరిధిలో వాటితో పాటు ఉన్న మిగతా 6చెరువులు ఉన్నట్లు వివరించారు. నిమజ్జనంకు సంబంధించి రూట్ మ్యాప్‌లను సిద్ధం చేసి చెరువులకు వెళ్లె రోడ్లను మరమ్మతు పనులు చేసుకోవాలన్నారు. వినాయకుల నిమజ్జనానికి ఉపయోగించే వాహనాలకు రవాణాశాఖ ముందస్తుగ అధికారులు సర్టిఫై చేయాలన్నారు. ప్రతి గణేశ్ మండపం వద్ద బందోబస్తును ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జన ప్రదేశాల్లో గత ఈతగాళ్లను అందుబాటులో పెట్టాలని మత్స శాఖ అధికారికి సూచించారు. గణేశ్ నిమజ్జనాన్ని పురస్కరించుకుని త్రాగునీరు, విద్యుత్, పారిశుద్యం, మెడికల్ క్యాంపు, లైటింగ్ వంటి సౌకర్యాలు ఉండేలా సంబంధిత అధికారులు చూడాలన్నారు. గణేశ్ నవరాత్రులు ముగించుకుని నిమజ్జనం చేసే సందర్భంలో అగ్నిమాపకధళం అధికారులు, సిబ్బంది అప్రమత్తంగ ఉండాలన్నారు. వినాయక నిమజ్జన స్థలాల వద్ద భారీ క్రేన్‌లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి నిమజ్జనం చెరువుల వద్ద అదనపు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, జనరేటర్ ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జనం సమయంలో విద్యుత్ తీగెల సమస్య అంటూ ఉండకుండ చూసుకోవాలన్నారు. జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో పారిశుద్యం అమలు చూడాలని ఆయన సూచించారు. నిమజ్జనం సమయంలో ట్రాఫిక్ సమస్య లేకుండ చేయాలని పోలీసులకు సూచించారు.

దీనిలో డిఆర్‌ఓ హరిప్రియ, మల్కాజ్‌గిరి డిసిపి గిరిధర్, భాగ్యనగర్ ఉత్సవ కమిటీ సభ్యులు,జిల్లా స్థాయి అధికా రులు, ఆయా మున్సిపాల్టీల కమిషనర్లు, తహశీల్దార్లు, అధికారులు, సిబ్బంది, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో వినాయక నిమజ్జనంకు ఏర్పాట్ల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి,పాల్గొన్న తదితరులు

## ధరణి సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

### -జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

**వికారాబాద్,సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** ప్రజలకు ఇబ్బంది కలగకుండా పద్ధతి ప్రకారంగా ధరణి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహసీల్దారులతో మాట్లాడుతూ, ప్రతిరోజు కనీసం 20 ధరణి సమస్యల పరిష్కారానికి కలెక్టర్ కార్యాలయానికి ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. సీనియారిటీ ప్రకారం సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలలో నమ్మకం కలిగించాలన్నారు. ధరణి పై వచ్చే దరఖాస్తుల పట్ల తహసీదారులు వెంటనే స్పందించాలన్నారు. ఇప్పటి వరకు పాస్ పుస్తకాలు అందని కేసులు చాలా ఉన్నాయని, ఇట్టి సమస్యలకు రూల్ ప్రకారంగా పరిష్కరించాలని సూచించారు. ఓ ఆర్ సి ఇవ్వడంలో పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. ప్రజలలో చెడ్డ పేరు రాకుండా పెండింగ్ ప ులన్నీ వెంటనే పరిష్కరించాలని తహసీల్దార్ లకు ఆదేశించారు. ఆర్డిఓలు ఇట్టి పనులను పర్యవేక్షిస్తుండాలని అన్నారు. సమ్మర్ స్పెషల్ రివిజన్ - 2023 లో భాగంగా జిల్లాలోని అన్ని కళాశాలల్లో గల విద్యార్థులను ఓటరుగా నమోదు చేయించాలన్నారు. 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి విద్యార్థిని గుర్తించి ఫామ్-6 ద్వారా నాలుగు రోజులలో వంద శాంతం ఓటరు నమోదు పూర్తి చేయాలన్నారు. చనిపోయిన, డబల్ ఓటు ఉన్న వారిని ఫారం -7 ద్వారా తొలగింపుల ప్రక్రియ వేగాంతం చేయాలన్నారు. ఫారం -8 ద్వారా మార్పులు చేర్పులు చేపట్టాలని సూచించారు. దివ్యాంగులు వయవృద్ధుల ు ఓటరు జాబితాలో ప్రత్యేక మార్కింగ్ చేయాలని, ప్రతి పోలింగ్ కేంద్రంలో కనీసం ఐదుగురు దివ్యాంగులు ఉండేలా చూడాలన్నారు. 80 సంవత్సరాలు దాటిన వారి వివరాలు, 100 సంవత్సరాలు పైబడిన వారిని గుర్తించాలని అన్నారు. ఫారం -6 క్రింద స్వీకరించినవి వెంటనే డాటా ఎంట్రీ ప ులు పూర్తి చేయాలన్నారు. ఇట్టి ప ులలో నిర్లక్ష్యం వహిస్తే బిఎల్‌ఓ లు, బి ఎల్ ఏ లతో పాటు తహసీల్దారులపై చర్యలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. జిల్లాలో రైతులకు యూరియా కొరత లేకుండా వ్యవసాయ అధికారులు చూసుకోవాలని అన్నారు. ప్రతివారం జిల్లాకు అవసరమైన యూరియా కేటాయింపులు జరుగుతున్నందున మండల వ్యవసాయ అధికారులు వచ్చిన స్టాక్ ప్రకారం ఏరియాను రైతులకు అందించాలన్నారు. సొసైటీలు, డీలర్లు, మార్కెట్ల ద్వారా యూరియా అమ్మకాల ు ఆన్లైన్ ద్వారా నిర్వహించినట్లయితే యూరియా కొరత లేకుండా చూసుకోవచ్చని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 1103 మంది రైతులకు రుణమాఫీ డబ్బులు వివిధ కారణాలవల్ల పడని వారి వివరాలు ఈనెల 14 వరకు సేకరించి వారికి సంబంధించిన డబ్బులు వారి ఖాతాలకు జమ అయ్యేలా చూడాలన్నారు. ఈనెల 16న పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకమును రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించ ున్నందున జిల్లా నుంచి రైతులను తరలించేందుకు 134 బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలియజేశారు. వికారాబాద్ నుండి 14, పరిగి 10, తాండూర్ 10, కొడంగల్ నుండి 100 బస్సులను కేటాయిస్తున్నట్లు ఆయన తెలిపారు. వ్యవసాయ అధికారులు, ఎంపీడీవోలు, ఎంపిఓలు, రైతులందరినీ సురక్షితంగా తరలించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. వాహనాల్లో వచ్చే రైతులందరికీ టిఫి ్ల, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనాలతో పాటు బస్సులలో త్రాగునీరు, స్నాక్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని వాహనాలను నాగర్ కర్నూల్ జిల్లా నార్లపూర్ కు మధ్యాహ్నం 1 గంట వరకు చేరుకునేలా చర్యలు చేపట్టాలని అన్నారు. బస్సులో వచ్చే రైతుల వివరాలను నమోదు చేసుకొని, తిరిగి వారి గమ్య స్థానానికి సురక్షితంగా చేర్చాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, వికారాబాద్ తాండూర్ ఆర్డీవోలు విజయకుమారి, శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, డిపిఓ తరుణ్ కుమార్, తహసిల్దార్ లు, ఎంపీడీఓ లు, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

## బొమ్మరాసిపేట్‌లో ఇళ్లపట్టాలు పంపిణీ

### -కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి

### -ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన వారికి గృహలక్ష్మి పథకం మంజూరు



బొమ్మరాసిపేట్‌లో ఇళ్లపట్టాలను పంపిణీ చేసిన మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న జడ్పీటిసి,సర్పంచు,ఎంపిటిసి, తహసీల్దార్ తదితరులు

**శామీర్‌పేట, సెప్టెంబరు 12, ప్రభాతవార్త**

బొమ్మరాసిపేట్ గ్రామంలో రెండవ విడతగ మంగళవారం రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి పర్యటించి పేదలకు ఇళ్లపట్టాలను పంపిణీ చేశారు. మంగళవారం శామీర్‌పేట మండలంలోని బొమ్మరాసిపేట్ గ్రామంలో పేదలకు ఇళ్లపట్టాలను ఆయన పంపిణీ చేశారు. గ్రామ సర్పంచు ఎం.గీతమహేందర్ ఆధ్వర్యంలో ఇళ్లపట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. మాట ఇచ్చిన విధంగ గ్రామానికి వచ్చి రెండవ విడతగ పట్టాలు పంపిణీ చేయటం జరుగుతుందని మంత్రి మల్లారెడ్డి అన్నారు. ఈ సందర్భంగ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో గత ప్రభుత్వాల హయాంలో ఇళ్లపట్టాలు పొందిన వారికి తిరిగి అవే పట్టాలున్న వారికి తెలంగాణ ప్రభుత్వం ఇళ్లపట్టాలను రెగ్యులర్ చేసి ఇస్తుందని మంత్రి మల్లారెడ్డి పేర్కొన్నారు. వెంటనే ఇళ్లస్థలాల్లో ఇళ్లను నిర్మించుకున్న వారికి గృహలక్ష్మి పథకం కింద 3లక్షల రూపాయల చొప్పున మంజూరు చేయటం జరుగుతుందన్నారు. గతంలో ఉన్న పట్టాలకు ఆ లేఅవుట్‌లోనే అవే నెంబర్లతో ఇళ్ల పట్టాలు క్రమబద్ధీకరణ చేసి పంపిణీ చేస్తున్నామన్నారు. గతంలో 384మందికి ఇళ్ల పట్టాలు ఉన్నందున అందరిక ఇస్తామని, ఎవరైనవారిలో మృతిచెందితో ఆ కుటుంబంలో మరొకరి పేరు మీద ఇవ్వటం జరుగుతుందని మంత్రి వివరాంచారు. ఇప్పటి వరకు 242ఇళ్ల పట్టాలు పంపిణీ చేశామని, మిగతావి కూడ త్వరలోనే ఇస్తామని ఆయన వివరించారు. సిఎం కెసిఆర్ సూచనలతో ఇళ్లపట్టాలు, గృహలక్ష్మి పథకం అమలు చేయటం జరుగుతుందన్నారు. గతంలో ప్రభుత్వం పట్టాలు ఇచ్చినప్పటికీ పొజిషన్ చూపలేదని, తెలంగాణ ప్రభుత్వం పొజిషన్ చూపుతుందని పక్కా పట్టా సర్టిఫికెట్ ఇవ్వటం జరుగుతుందన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి గతంలో ఉన్న వారికి గతంలో రాని వారికి కూడ కొందరికి కొత్తగ ఇళ్ల పట్టాలు ఇస్తామని మంత్రి మల్లారెడ్డి హామీ ఇచ్చారు. ఇళ్లను నిర్మించుకుని మాడల్ కాలనీగ అభివృద్ధి చేసుకుందామన్నారు. అదే విధంగ దళిత కుటుంబాలకు కూడ దళితబంధు అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం దళితులు ఆర్థికంగ ఎదగాలని దళితబంధును అమలు చేస్తుందన్నారు. గ్రామంలో సమస్యలు పరిష్కరించటానికి కృషి చేస్తున్నానని, రోడ్లను కూడ ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, గ్రామ సర్పంచు ఎం.గీతమహేందర్, ఎంపిటిసి ఇందిర, తహసీల్దార్ సత్యనారాయణ, ఉపసర్పంచు,పలువురు వార్డుసభ్యులు,మండల బిఆర్‌ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్, మేడ్చల్ ఎఎంసి వైస్‌చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచులు ధార భాస్కర్, జామ్ రవి, గ్రామ నాయకులు కె.సత్యనారాయణ, రవి కిరణ్‌రెడ్డి, రాజు, గోపాల్, మండల నాయకులు కృష్ణారెడ్డి, ఐలయ్యయాదవ్, చాంద్‌పాష, మైసయ్య, వంగ నర్సింహ్మారెడ్డి,విష్ణు, వంగ వెంకట్‌రెడ్డి, పవన్, పలువురు నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా వీణ



చైర్‌పర్సన్ భర్త శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే తండ్రి విఠల్ రెడ్డి

**తాండూరు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జి. శ్రీనివాస్‌చారి సతీమణి జి. వీణను నియమించారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా జి.వీణా, వైస్ చైర్మన్‌గా పటేల్ ఉమాశంకర్, సభ్యులుగా చిన్నోళ్ల హరిహరగౌడ్, షేక్ ఖాసిం అలీ, ఎం.ప్రకాశం, కుర్వ బీరప్ప, ఉడిమేశ్వరం గోపాల్‌రెడ్డి, మహమ్మద్ ముస్తఫా, నేనావత్ గోవింద్ నాయక్, ఏ.వెంకటప్ప, ఎం.వెంకటయ్య, జె.శ్రీనివాస్, బి.భాను ప్రసాద్, ఎస్.ప్రశాంత్‌గౌడ్‌లతో పాటు ఎల్మకన్నె పీఏసీఎస్ చైర్మన్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి, అసిస్టెంట్ డైరెక్టర్ అగ్రికల్చర్ తాండూరు, మున్సిపల్ చైర్‌పర్సన్ తాండూరులను సభ్యులుగా ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు చెక్కులు అందజేత



ర్యాంకులు సాధించిన విద్యార్థులకు చెక్కును అందజేస్తున్న కళాశాల చైర్మన్ శశిధర్‌రెడ్డి

**మేడ్చల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** మేడ్చల్ పట్టణంలోని ఎస్ఎస్ఆర్ జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు స్థానిక జంగ లక్ష్మయ్య కళ్యాణమండపంలో మంగళవారం జరిగాయి. ఈ సందర్భంగా గత సంవత్సరం ఇంటర్‌లో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయిలో 2 వ ర్యాంకు సాధించిన బైపిసి విద్యార్థిని సుల్తానాకు రూ.5 వేలు, ఎంపిసిలో రాష్ట్ర స్థాయి 3 వ ర్యాంకు సాధించిన విద్యార్థిని సునీత నాయక్‌కు రూ.2500లు నగదు పారితోషం చెక్కును కళాశాల చైర్మన్ శశిధర్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల మేనేజ్‌మెంట్ చంద్రశేకర్‌రెడ్డి, రమేష్, పరాశర చారి, శ్యాంసన్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడలతో మానసిక ఉల్లాసం: జక్కా



గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న మేయర్ వెంకట్‌రెడ్డి, స్కూల్ డైరక్టర్ శ్వేతారెడ్డి, ప్రిన్సిపల్ రూపారెడ్డి

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీర ధారుడ్యం కల్గుతుందని పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలోని రోటర్‌డ్యామ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో జరిగిన రెండవ రాష్ట్రస్థాయి రోప్‌స్కిప్పింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. తెలంగాణ రోప్‌స్కిప్పింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండురోజుల పాటు ఇక్కడ పోటీలను నిర్వహించారు. దేవేంద్ర విద్యాలయ, మెరిడియన్ ఇంటర్నేషనల్ స్కూల్, రోటర్‌డ్యామ్ ఇంటర్నేషనల్ స్కూల్, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, తక్షశిల పబ్లిక్‌స్కూల్, ఉప్పల్ కేంద్రీయ విద్యాలయ, ఖమ్మం కేవీ పాఠశాలల నుంచి 168 మంది విద్యార్థులు పాల్గొన్నారు. రోటర్‌డ్యామ్ స్కూల్ ప్రిన్సిపల్ రూపారెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించగా గెలుపొందిన విద్యార్థులకు మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. విద్యార్థులు ఉత్సాహంగా ఆడి తమ ప్రతిభను కనబరిచి దేశానికి వన్నె తేవాలని మేయర్ పేర్కొన్నారు. ఈపోటీలలో రోటర్‌డ్యామ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు ప్రథమస్థానంలో నిలిచి ట్రోఫీని అందుకున్నారు. దేవేంద్ర విద్యాలయ ద్వితీయ, మెరిడియన్ తృతీయ స్థానాలు పొందగా వారికి బహుమతులు ప్రధానం చేసి మెడల్స్‌ను అందజేశారు. ఈకార్యక్రమంలో స్కూల్ డైరక్టర్ శ్వేతారెడ్డి, రోప్‌స్కిప్పింగ్ అసోసియేషన్ ప్రధానకార్యదరి ్శ భానుప్రకాష్‌నాయర్, పీర్జాదిగూడ ఎంపీ కార్పొరేటర్ శారదా ఈశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులో అంగన్‌వాడీల సమ్మె



**తాండూరు సెప్టెంబర్12,ప్రభాతవార్త :** తాండూరు పట్టణంలో ఆర్డీఓ కార్యాలం ఎదుట అంగన్‌వాడీ ఉద్యోగులు నిరవధిక సమ్మె రెండో రోజు కొనసాగించారు. మంగళవారం అంగన్‌వాడీల సమ్మెకు సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీ టీచర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సెక్టార్ లీడర్స్ జయంతి బేబి,శశికళ రాజేశ్వరి శోభ సుధారాణి అంజమ్మ, నరసమ్మ,బాలమణి,వినోద వసంత వాణి అంగన్‌వాడీ టీచర్స్ హెల్పర్స్,తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతి

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ కమ్యూనిటీ ఆసుపత్రికి మధ్యాహ్నం గుర్తుతెలియని 30 నుంచి 35 సంవత్సరాలు కల్గిన వ్యక్తి వచ్చి ఏమి మాట్లాడలేని స్థితిలో పడిపోయాడు. దీంతో ఆసుపత్రి సిబ్బంది ఘట్‌కేసర్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు చేరుకొని ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించగా అతని పరిస్థితి విషమంగా ఉందని గాంధీ ఆసుపత్రికి తరలించాలని వైద్యులు చెప్పడంతో అంబులెన్సులో తరలిస్తుండగా మృతిచెందాడు. మృతదేహాన్ని ఆసుపత్రిలోని గదిలో భద్రపరిచామని, మృతుని కుడిచేతికి తెలుపురంగు కడియం, వీపులో కుడివైపున పుట్టుమచ్చ ఉందని, ఎవరైనా గుర్తుపడితే ఘట్‌కేసర్ పోలీసులను 8712662178, 8712580132 నంబర్లకు సంప్రదించాలని ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎం.మహే ందర్‌రెడ్డి సూచించారు.

# జిల్లా కలెక్టర్ పై వచ్చిన అసత్య ఆరోపణలు ఖండిస్తున్నాం : ట్రెస్సా



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ట్రెస్సా సంఘం నాయకులు

**వికారాబాద్,సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ గారిపై వచ్చిన అసత్య ఆరోపణలని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ నాయకులు అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత కొన్ని రోజులుగా వివిధ దిన పత్రికలలో ప్రచురితమవుతున్న పరిగి మండలం, రాఘవపూర్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 95, 96 మొత్తం విస్తీర్ణం 22.02 ఎకరాల భూమి విషయమై ప్రచురిస్తూ అవి సీలింగ్ భూములని ప్రచురించడం జరిగింది. వాటిని అక్రమంగా పిఒబి ఎంచి తొలగించి, రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపణలు జిల్లా కలెక్టర్‌పై రావడం అసత్యమని వారు తెలిపారు. ఇట్టి విషయంలో సంబంధిత రికార్డులను పరిశీలించగా, సదరు సర్వే నంబర్లు 95, 96 లలో గల భూములను సీలింగ్ డిక్లరేషన్ చేయడం జరిగినప్పటికీ, అట్టి భూమిపై టేనన్సీ హక్కుదారు వారసుల అర్జీ మేరకు అప్పటి తహసీల్దార్ ప్రొసీడింగ్ నెం. బి/2090/1988, తేదీ : 18.11.1988 ప్రకారం టెనన్సీ హక్కులు పొందినారు. ఆ టెనన్సీ హక్కుదారులు చైర్మన్, ల్యాండ్ రిఫార్మ్స్ అప్పిలేట్ ట్రిబ్యునల్ రంగారెడ్డి, మెదక్ జిల్లా ముందు అప్పీలు చేసుకోగా, ఆ అప్పిలేట్ ట్రిబ్యునల్ ఎల్ఆర్ఏ నెం.42 ఆఫ్ 1993 తేదీ : 18.01.1995 నాడు జారీ చేసిన ఆదేశముల ప్రకారం సర్వే నంబరు 95, 96 లోని మొత్తం విస్తీర్ణంను సీలింగ్ మిగులు భూముల నుంచి తొలగించబడ్డాయి. ఇట్టి భూములను 2016-17, ఎల్ఆర్‌యూపి సమయంలో పహాని రికార్డులో పట్టాదారులుగా నమోదు చేయడం జరిగిందని వారు వివరించారు. తదుపరి ధరణి ఆన్ లైన్ లో నమోదైనదని తెలిపారు. పై భూములకు సంబంధించి అన్ని రికార్డులను సక్రమంగా పరిశీలించిన పిదపనే ధరణి పీఓబి నుంచి తొలగించనైనదని, తహసిల్దార్ కార్యాలయంలో జరిగిన రిజిస్ట్రేషన్ కు సంబంధించి పట్టాదారులు, కొనుగోలుదారులు స్లాట్ బుకింగ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని తెలిపారు, దీనిపై ఎలాంటి అగ్రిమెంట్ జరిగిన, ఎటువంటి ఆక్షేపణలు, విభేదాలు ఉన్నచో సివిల్ కోర్టు ద్వారా సమస్యను పరిష్కరించుకోవలసి ఉంటుందన్నారు. ఇట్టి విషయంలో కొందరు నిజా నిజాలు తెలుసుకోకుండా అధికారులపై నిరాధారమైన ఆరోపణలు, అసత్య ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. ఉద్యోగులు ఉన్నతాధికారులు, వారి కుటుంబ సభ్యులు ఆత్మస్థైర్యం దెబ్బతినేలా చేస్తున్నారని మండిపడ్డారు. ఇట్టి విషయాన్ని ట్రెస్సా సంఘం తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. నిరాధార ఆరోపణలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని అన్నారు. ఇక ముందు ఎవరైనా ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తూ రెవె న్యూ ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేసినా రెవె న్యూ శాఖ పెన్ డౌన్ కార్యక్రమానికి పిలుపునిస్తుందని తెలిపారు. ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడినట్లయితే వారిపై జిల్లా అధికారుల ఆదేశాల ప్రకారం చట్టరీత్యాచార్యులు తీసుకోబడతాయని హెచ్చరించారు. వ్యవస్థ లోపాలు ఉంటే సరిదిద్దుకోవడానికి అన్ని అంశాలను పునఃపరిశీలించడానికి రెవె న్యూ డిపార్ట్మెంట్ ఎల్ల వేళల స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెస్సా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోహర్ చక్రవరి, కార్యదర్శి అమరేంద్ర కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి విజయేందం, డివిజన్ ప్రెసిడెంట్ కె.రమేశ్‌కుమార్, తహసీల్దార్లు తారాసింగ్, విజయ్‌కుమార్, పురుషోత్తం, కిషన్, ఆనంద్‌రావు, దానయ్య, నియామత్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# బూత్‌స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలి

- విజయబేరీ సభను జయప్రదం చేద్దాం
- కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ ప్రభుపాటిల్



సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ ఇంచార్జ్ ప్రభుపాటిల్.

**తాండూరు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా బూత్‌స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలని పార్టీ చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్, గుల్బర్గ ఎమ్మెల్యే అల్లం ప్రభుపాటిల్ అన్నారు. మంగళవారం తాండూరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ పట్టణ అధ్యక్షులు హబీబ్‌లాల ఆద్వర్యంలో కాంగ్రెస్ విజయబేరీ సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పార్లమెంట్ ఇంచార్జ్ అల్లం ప్రభుపాటిల్, మాజీ మంత్రి వినోద్‌కుమార్, డీసీసీ జిల్లా అధ్యక్షులు రామ్మోహాన్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు రమేష్ మహారాజ్, జెడ్పీటీసీ ధారాసింగ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభు పాటిల్ మాట్లాడుతూ... వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని తెలిపారు. ప్రతి గ్రామ, మండల బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటకి తిరిగి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాలు గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని ప్రజలకు అర్థమయ్యేలా చేయాలని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చి తీరుతుందని అన్నారు. కర్ణాటక ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు డిక్లరేషన్, దళిత డిక్లరేషన్, నిరుద్యోగ డిక్లరేషన్‌లను ప్రకటించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ నెరవేర్చే హామీలను ప్రజలకు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఈ నెల 17న మహేశ్వరంలోని తుక్కుగూడలో జరిగే కాంగ్రెస్ విజయబేరీ భారీ బహిరంగ సభకు తాండూరు నుండి పెద్ద ఎత్తున నాయకులు, కారకర్తలు తరివచ్చి వియవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, రాహూల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేతో పాటు వివిద రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పార్టీ ముఖ్య నేతలు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పి.బస్వరాజ్, సయ్యద్ షకూర్, వివిద మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మెతో కార్యకలాపాలకు ఆటంకం



ఘట్‌కేసర్‌లో ఎంఆర్‌సీ కార్యాలయానికి తాళం వేసిన దృశ్యం

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగుల చేస్తున్న సమ్మెతో విద్యా కార్యాలయంలో కార్యాకలాపాలు నిలిచిపోయాయి. ఘట్‌కేసర్‌లోని మండల విద్యావనరుల కేంద్రంలో పనిచేస్తున్న ఏడుగురు ఎస్ఎస్ఏ సిబ్బంది 14 రోజులుగా విధులను బహిష్కరించి మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహిస్తున్న ధర్నాలో పాల్గొంటున్నారు. ఎంఆర్‌సీలో ఐఈఆర్‌పీ, సీఆర్‌పి, ఎంఐఎస్, కంప్యూటర్ ఆపరేటర్లు, పిటీఐ, మెసెంజర్, డిపిఓ ఏపీఓ క్యాటగిరిలో తాత్కాలికంగా పని చేస్తున్నారు. సమగ్ర శిక్షా ఉద్యోగులందరిని విద్యాశాఖలో విలీనం చేసి ప్రభుత్వం తమను పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రస్థాయి నుంచి మండల స్థాయి వరకు విద్యావ్యవస్థలో ఉద్యోగులు సమ్మె కొనసాగిస్తున్నారు. కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు, ప్రతి ఉద్యోగికి జీవితభీమా 10 లక్షలు, ఆరోగ్యభీమా 5 లక్షల సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. పీటీఏ స్కూల్‌లో లేకపోవడంతో విద్యార్థులకు ఆటలు, వృత్తి విద్యా, ఆర్ట్‌క్రాఫ్ సేవలు ఆగిపోగా, మెసెంజర్ లేక ఎంఇఈ కార్యాలయం తాళం తీయక శుభ్రం చేసే పనులు జరుగడం లేదు. ఉపాధ్యాయ బదిలీలకు సంబంధించిన సమాచార సేవలు, మధ్యాహ్న భోజన సేవలు, స్కూళ్లకు సరఫరా చేయా ల్సిన సన్న బియ్యం పని, డాటా నిలిచిపోయాయి. విద్యా పరంగా ఎంఈఓ కార్యాలయాలు, పాఠశాలకు సంబంధించిన కార్యకలాపాలకు ఆటంకం కల్గుతున్నది.

## కొర్రెముల పంచాయతీ సభ్యులు బీఆర్ఎస్‌లో చేరిక



కొర్రెముల పంచాయతీ వార్డు సభ్యులు కాంగ్రెస్ నుండి మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న దృశ్యం.

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** మండలంలోని కొర్రెముల గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ వార్డు సభ్యులు మంగళవారం మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కొర్రెముల పంచాయతీ వార్డు సభ్యులు పర్నాటి బాబు, జువ్వస్వామిలు కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీ నాయకులు యెరుకల దుర్గారాజు గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మంత్రి నివాసానికి పార్టీలో చేరినట్లు తెలిపారు. బీఆర్ఎస్‌లో చేరుతున్న వారికి మంత్రి మల్లారెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వార్డు సభ్యుడు యెరుకల దుర్గారాజు గౌడ్, కోళ్ల యాదగిరి, వంగాల సురేందర్ రెడ్డి, గొబ్బిరి మన్యం, కట్ట నగేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయిలో ఉపాధ్యాయ దినోత్సవం

-15మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానాలు

**శామీర్‌పేట, సెప్టెంబరు 12, ప్రభాతవార్త** శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ హాల్‌లో మండల స్థాయిలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. మంగళవారం మధ్యాహ్నం శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయ సమావేశ హాల్‌లో 15మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి ఘనంగ ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు సన్మానించారు. శామీర్‌పేట మండలంలోని వివిధ గ్రామాల ప్రభుత్వ పాఠశాలల నుంచి ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఉపాధ్యాయ వృత్తి మహాగొప్పదని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి విద్యాప్రతిభను చాటాలన్నారు. ఉత్తమ ఫలితాలను విద్యార్థులు సాధించేలా కృషి చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, ఎంఇఓ వసంతకుమారి, ఎంపిటిసి ఇందిర, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆర్.వెంకట్రామరెడ్డి, ఎం.వెంకటేశం, పి.తిరుమలేశ్, యు.కుమార్, గురాచారి, సుజాత, పలువురు ఉపాధ్యాయ నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**తలకొండపల్లి సెప్టెంబర్12,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన బైండ్ల లక్ష్మమ్మ మరణించడంతో ఈ విషయం బిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 3వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## నిరంతరం వృద్ధిని అందించడమే లక్ష్యం

**శామిర్‌పేట సెప్టెంబర్12,ప్రభాతవార్త :** ఇన్నోవేషన్,ఎక్సలెన్స్‌కు మారుపేరుగా ఉన్న బాస్ అప్లయెన్సెస్,పరిశ్రమలో ముందెన్నడూ లేనట్లుగా 5 సంవత్సరాల వారంటీతో కూడిన మొట్టమొదటి హ్యాండ్ బ్లెండర్‌ను సగర్వంగా పరిచయం చేసింది. 1985 నుంచి ఘన చరిత్ర కలిగిన బాస్ పట్టదల,నిరంతరం వృద్ధి వ్యూహాత్మక సంస్కరణతో తన మిషన్‌ను ప్రారంభించింది. ఫలితంగా దేశంలో మొట్టమొదటి హ్యాండ్ బ్లెండర్ సృష్టించింది. ఇది వంట పద్ధతులను పునర్నిర్వచించడమే కాకుండా భారతీయ కుటుంబాలు పనిచేసే విధానాన్ని కూడా మారుస్తోంది. వైవిధ్యమైన ఉత్పత్తుల శ్రేణిని విస్తరిస్తున్నట్లు వెల్లడించింది.

## రబి సీజనులో కందిపంటను సాగుచేయాలి

-వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్త సుధాకర్

**పెద్దేముల్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** రబి సీజనులో కంది పంటను సాగు చేసి అధిక లాభాలను పొందాలని తాండూరు వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్త సుధాకర్ అన్నారు. మంగళవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని రైతువేదికలో అంబురామేశ్వర రైతు ఉత్పత్తి దారుల సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త సుధాకర్ మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజనులో వేసిన కంది పంట దెబ్బతిన్న రైతులు రబి సీజనులో కంది పంటను సాగుచేయాలని అన్నారు. మార్కెట్‌లో తాండూరు కందిపప్పుకు మంచి డిమాండ్‌తో పాటు ధర కూడా ఎక్కువగా ఉన్నందున రబి సీజనులో కంది పంటను సాగుచేసుకోవాలని సూచించారు. రబి సీజనులో కంది పంటను సాగు చేయడం వల్ల అత్యధిక దిగుబడి వచ్చె అవకాశం ఉందని అన్నారు. వ్యవసాయశాఖ ఏడిఏ రుద్రమూర్తి మాట్లాడుతూ ఎరువులు, విత్తనాలు కొరత లేకుండా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య సంస్థ వ్యవస్థాపకుడు వేణుగోపాల్‌రెడ్డి, పెద్దేముల్ మండల వ్యవసాయ అధికారి నసీర్, ఏకలవ్య కార్యదర్శి బాలక్రిష్ణ,జిల్లా పీపీసీ కోఆర్డినేటర్ చంద్రకాంత్‌రెడ్డి,ఏఈఓ స్వాతి, అంబురామన్న పీపీసి చైర్మెన్ తుల్జప్ప, కార్యదర్శి పొట్టిపల్లి శ్రీనివాస్‌రెడ్డి,సీఈఓ అశోక్, డైరెక్టర్లు ఏ,చంద్రశేఖర్, ఉదయ కుమార్, బిచ్చన్న, నాగులపల్లి, గాజీపూర్, పెద్దేముల్, బుద్దారం, మంబాపూర్, ఆత్కూర్, ఇందూరు, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అప్పాయిపల్లిలో వైద్య శిబిరం

**కొడంగల్ రూరల్, సెప్టెంబరు ప్రభాతవార్త:** మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామంలో మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి దంత వైద్య కళాశాల ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామ పాఠశాలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో 105 మంది విద్యార్థులకు దంత సమస్యలపై పరీక్షలు నిర్వహించి అవ గాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యులు నిహారిక, పూజ, జగదీశ్, అక్షిత, ఆకాంక్ష, శ్రీలేఖ, దేదిప్య, రవీందర్, సిబ్బంది ఆలవేలు, యూసుఫ్, సుదర్శన్, గ్రామ సర్పంచ్ గీత, పాఠశాల హెచ్ఎం విష్ణుకుమార్, ఉపాధ్యాయులు నాగప్ప, చంద్రకళ, వీరేశం, వెంకటయ్య, ఎస్ఎంసీ చైర్మన్ హన్మంతు,గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్నికల పోలింగ్ బూత్‌లను పరిశీలించిన సిఐ సైదయ్య



గ్రామ పంచాయతీ రికార్డులను తనిఖీ చేస్తున్న ఎంపిడివో విజయలక్ష్మి

**యాచారం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త** యాచారం మండల పరిధిలోని తమ్మలోనిగూడ గ్రామంలోని ఎన్నికల బూత్‌లను మంగళవారం ఎన్నికల అధికారులు, పోలీసుల ఆధ్వర్యంలో ఎంపిడివో విజయలక్ష్మి పరిశీలించారు. తెలంగాణ శాసనసభ ఎన్నికలు సమీపిస్తున్నందున పోలీసులు, ఎన్నికలకు సంబంధించిన అధికారులు గ్రామాల్లో పర్యటించి ఎన్నికల బూత్‌ల వివరాలను సేకరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని 11, 12 బూత్‌లను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామపంచాయితీ కార్యాలయంలోని రికార్డులను ఆమె తనిఖీ చేశారు.

## భారతీయ భీం సేనా సేవలు అమోఘం



అనాధ ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేసిన యువకులు

**నందిగామ సెప్టెంబర్12,ప్రభాతవార్త :** స్పందించే దాన గుణం ఎల్లప్పుడు పరిమళిస్తుందనడానికి ఈ యువకులే నిదర్శనం.. నందిగామ మండల కేంద్రానికి చెందిన భారతీయ భీం సేనా యూత్ యువకులు పూర్ణం శ్రీకాంత్ ఆధ్వర్యంలో అనాధ వృద్ధులకు మంగళవారం అన్నదానం చేసి వారి ఆశీస్సులు తీసుకున్నారు. దిక్కుమొక్కులేని ఆభ్యాగులకు పండ్లు పంపిణీ చేసి అన్నదానం చేసి ఆకలి తీర్చిన యువకులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో భారతీయ భీం సేనా యూత్ సభ్యులు పబ్బతి కరుణాకర్,ఎకుల కర్ణ,కట్టప్ప,సంజీవ్,బీస బాలయ్య,తుప్పర రాజు,బీస నరసింగ్ రావు,బీస శ్రీను,కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

## బాలంపేట్‌ను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి



తహసీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న అఖిల పక్షం నాయకులు

**దౌల్తాబాద్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త** దౌల్తాబాద్ మండల పరిధిలోని బాలంపేట్‌ను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని మంగళవారం అఖిల పక్షం ఆధ్వర్యంలో తహసీల్దార్ సి.విజయ్‌కుమార్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలంపేట మండల కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు 14 గ్రామ పంచాయతీలతో కలిపి మండల కేంద్రం ఏర్పాటుకు ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు తెలిపారు. బాలంపేట పరిసర గ్రామాల ప్రజలు ర్యాలీగా బయలుదేరి దౌల్తాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. అంతకు ముందు మండల కేంద్రంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పార్వతమ్మ, పీఏసీఎస్ చైర్మన్ శేరి వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ బసంతమ్మ, వెంకటప్ప, గుండెపల్లి సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి, నాయకులు దస్తప్ప, దూది వీరేందర్, నరోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ ఫోన్ పోతే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చు : ఎస్ఐ కాశీనాథ్

**పెద్దేముల్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** ఎవరైన మొబైల్ పోన్ పోగొట్టుకున్నట్లయితే పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేయవచ్చని పెద్దేముల్ ఎస్ఐ కాశీనాథ్ అన్నారు. ఎస్ఐ కాశీనాథ్ తెలిపిన వివరాల ప్రకారం..పెద్దేముల్ మండలం జనగాం గ్రామానికి చెందిన చెక్కల నర్సిములు ఫోన్ మూడు నెలల క్రితం బైక్‌పై వెళుతున్నప్పుడు కింద పడిపోయింది. దీంతో చెక్కల నర్సిములు పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేయగా సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా మొబైల్ పోన్‌ను ట్రాక్ చేసి మంగళవారం బాధితుడు నర్సిములుకు పోన్‌ను అందజేశారు. ఇట్టి మొబైల్ పోన్‌ను ట్రేస్ చేయడంలో ముఖ్య పాత్రలు పోషించిన ఎస్ఐ కాశీనాథ్,రైటర్ రవిందర్, మాసయ్యలను డిఎస్‌పి, సిఐలు అభినందనలు తెలిపినట్లు చెప్పారు. ఎవరైన మొబైల్ పోన్ పోయినట్లయితే ఐయంఈఐ నెంబర్, ఆధార్‌కార్డు ద్వారా మీసేవా కేంద్రంలో అప్లై చేసి రశీదు తీసుకొని పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేయాలని అన్నారు. సీఈఐఆర్ పోర్టల్ వచ్చిన తరువాత పెద్దేముల్ పోలీస్‌స్టేషన్ నందు పోన్ ట్రేసింగ్ చేయడం మొదటిసారి అని అన్నారు.

## కుల్కచర్లలో ఘనంగా ఎల్లమ్మ బోనాలు



ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పిస్తున్న కల్లు గీత సొసైటి కాంట్రాక్టర్ ఏదుల సంతోష్‌గౌడ్

**కుల్కచర్ల సెప్టెంబర్11,ప్రభాతవార్త :** కుల్కచర్ల మండల కేంద్రంలోని అంగడి బజార్ కాలనీలో వెలిసిన ఎల్లమ్మ అమ్మవారి బోనాలు గౌడ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా కుల్కచర్ల మండల కేంద్రంలో అమ్మవారికి బోనాలు సమర్పించడం ఆనవాయితీ. మంగళవారం డిపో కాంట్రాక్టర్ ఏదుల సంతోష్‌గౌడ్ ఈ ఉత్సవాలను నిర్వహించారు. ఇది గౌడ కులస్థులకు ప్రత్యేకంగా కుటుంబాలన్నీ బోనాలు చేసుకుని అమ్మవారికి నైవేద్యం సమర్పిస్తారు. ఈ కారక్రమంలో మండల గౌడ సంఘం అధ్యక్షుడు మాలె కృష్ణయ్యగౌడ్,సొసైటి మెంబర్లు మాలె నారాయణ,కాంగారి జంగయ్య,ఏదుల సత్యయ్యగౌడ్,పల్లె వెంకటరాములు,ఏదుల రమేష్,లొడ్డ నర్సిములుగౌడ్,లొడ్డ బాలయ్యగౌడ్ మరియు గౌడ సంఘం పబ్బులు మహిళలు పాల్గొన్నారు.

**IN THE COURT HON'BLE I ADDL. DISTRICT JUDGE, SURYAPET DISTRICT, AT: SURYAPET**
**A.S. No. 27 of 2023**

Between:
**Ananthula Malleshwari** ...Appellant
And
**Bathula Swetha, & others** ...Respondents

To,
**1) Bathula Swetha,** W/o. B. Durga Prasad Reddy, Aged about 34 years, Occ: Housewife, R/o. G6, Saidarshan Apartments, Veera Reddy Nagar, Nacharam, Ranga Reddy district (R1)

Please take notice that the above named Appellant has filed the above Appeal suit with AS No.27 of 2023 as per the orders of the Hon'ble Court, issuing this notice by informing the date of hearing and the matter is posted on **20-09-2023** for your appearance before the above said Hon'ble Court. Therefore, please make it convenient yourself to attend the above said Hon'ble Court on 20-09-2023 at 10-30 a.m. by person or through advocate, failing which the matter will be decided on merits.

(BY ORDER OF THE HON'BLE COURT)

**M/s. GOLI VIPLAV REDDY ADVOCATE**
Plot No: 247, Phase-II, F.C.I. Colony, Vanasthalipuram, Hyderabad - 70, **9848283777.**
**Counsel for the Appellant**

**IN THE COURT HON'BLE I ADDL. DISTRICT JUDGE, SURYAPET DISTRICT, AT: SURYAPET**
**I.A. No. 117 of 2023 IN A.S. No. 27 of 2023**

Between:
**Ananthula Malleshwari,** ...Petitioners/Appellant
And
**Bathula Swetha, & others** ...Respondents/Respondents

To,
**1) Bathula Swetha,** W/o. B. Durga Prasad Reddy, Aged about 34 years, Occ: Housewife, R/o. G6, Saidarshan Apartments, Veera Reddy Nagar, Nacharam, Ranga Reddy district (R1)

Please take notice that the above named Appellant has filed the above Appeal suit with AS No. 27 of 2023 as per the orders of the Hon'ble Court, issuing this notice by informing the date of hearing and the matter is posted on **20-09-2023** for your appearance before the above said Hon'ble Court. Therefore, please make it convenient yourself to attend the above said Hon'ble Court on 20-09-2023 at 10-30 a.m. by person or through advocate, failing which the matter will be decided on merits.

(BY ORDER OF THE HON'BLE COURT)

**M/s. GOLI VIPLAV REDDY ADVOCATE**
Plot No: 247, Phase-II, F.C.I. Colony, Vanasthalipuram, Hyderabad - 70, **9848283777.**
**Counsel for the Appellant**

**CAUTION NOTICE**

This Caution Notice is issued to all the general public that my client **SMT. ALE AKSHITHA** W/o. Jupally Vishal, R/o. Plot No. 300, Flat No. 503 OAKLAND RIDGE Apartments, Road No. 22, HMDA, Uppal, Bhagayath Hyderabad, had entered into the agreement of sale by paying valid advance sale consideration for purchase of the Plot No. 21, admeasuring to 288.88 Sq. Yards or 241.50 Sq. Meters located in Sy. No. 37, Valley View – III, Situated at Mansan pally Revenue Village & Gram Panchayath, Maheshwaram Mandal, Ranga Reddy District., Vide Approved Lay out No. 333/06/HRO/H2 and is bounded by North : Plot No. 20 :: South : Plot No. 22 :: East : 33' Wide Road :: West : Plot No. 27 :::: My client is purchasing the above Property from her Vendor Smt.Sega Usha Kiran, W/o. Sega Anil Kumar, R/o. G1, H Block, Rainbow Vistas Rock Garden, Green Hills Road, Near IDL Lake Moosapet, Balanagar, Medchal Malkajgiri District., It is hereby informed to the general public through this caution notice that if any body have any objection about this sale transaction they can intimate the same along with the documentary evidence to the undersigned with in Seven days from the date of this publication. If no objections received on or before the stipulated period it is deemed that nobody is having any objection and my client will move to the registration of the scheduled property in her name. It is further informed that any objections received after the stipulated period will not be entertained and my client is in no way responsible and in no way liable for the same.

**K.V.S.SREEDHAR**
ADVOCATE
2-16-95, Street No. 2, Prashanth Nagar, Opp. Survey of India, Uppal, Hyderabad – 500 039.
**Cell No. 9949591593**

## సర్ ఆర్థర్ కాటన్‌ను మించిపోయిన అభినవ భగీరథుడు కెసిఆర్

**-జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గాదె రాజశేఖర్**

**శంషాబాద్ సెప్టెంబర్12,ప్రభాతవార్త :** ఆంధ్ర ప్రాంతానికి గోదావరి నీటిని మళ్లించి ఆ ప్రాంతానికి ఆరాధ్య దైవంగా మారిన కాటన్ దొరను మించిన విధంగా ముఖ్యమంత్రి కెసిఆర్ కనివిని ఎరుగని రీతిలో సాగునీటిని ప్రాజెక్టులను చేపట్టి అభినవ భగీరథుడుగా రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మారారని రంగారెడ్డి జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు గాదే రాజశేఖర్ పేర్కొన్నారు. దిగువ ప్రాంతంలో ఉన్న కృష్ణానది నీటిని ఎగువ ప్రాంతంలో ఉన్న రంగారెడ్డి ప్రాంత పాదాలు తడుపుతూ ఈ ప్రాంత రైతుల సాగునీటి సమస్యలతో పాటు ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరించడానికి సిద్ధమైన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ముఖ్యమంత్రి కెసిఆర్‌తో మాత్రమే సాధ్యమైందని ఆయన అన్నారు. ఈ పథకం ద్వారా రంగారెడ్డి జిల్లా ప్రజల చిరకాల కోరిక తీరని ఉన్నదని అన్నారు. కృష్ణానది నీటిని ఎగువ ప్రాంతంలో ఉన్న రంగారెడ్డికి తీసుకురావడం సాధ్యం కాదని గత 7దశాబ్దాలుగా పాలకులు ఈ ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేసి ఎడారిగా మార్చడానికి ప్రయత్నించారని ఆవేదన వ్యక్తం చేశారు. మొక్కవోని ఆత్మ విశ్వాసంతో అసాధ్యం అనుకున్న దాన్ని సుసాధ్యం చేసి చూపించిన కెసిఆర్ తెలంగాణ రైతాంగానికి సర్ ఆర్థర్ కాటన్ కన్నా గొప్పవాడని ఆయన అభినందించారు. ఓవైపు కాళేశ్వరం ప్రాజెక్టు మరోవైపు పాలుమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి తెలంగాణ ప్రజలకు శాశ్వతంగా నీటి సమస్య లేకుండా వ్యవసాయానికి జీవం పోశాడని గాదె రాజశేఖర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం లేకుండా రాష్ట్ర బడ్జెట్లోనే ఇలాంటి మహోత్తరమైన ప్రాజెక్టులను నిర్మించి దేశానికే ఆదర్శంగా నిలిచారని స్పష్టం చేశారు.

## ఆరోగ్యవంతమైన తరాన్ని నిర్మించడానికి అవగాహన మొదటి మెట్టు



**శంషాబాద్ సెప్టెంబర్12,ప్రభాతవార్త :**
జిఎంఆర్ విఎఫ్ ఆధ్వర్యంలో జాతీయ పోషకాహారం వారోత్సవాలను మంగళవారం నిర్వహించి బాలబాలికలకు, మహిళలకు పౌష్టికాహారంపై అవగాహన కలిగించారు. డాక్టర్ రెడ్డీస్ భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న 150మందికి స్థానికంగా లభించే ఆహారాలు, అనుబంధ పోషకాహారం తినడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఆరోగ్యకరమైన భారతదేశం యొక్క దార్శనికతను నెరవేర్చే ప్రయత్నంలో, జిఎంఆర్‌విఎఫ్ తన మూడు చోట్ల ఉన్న పోషకాహారం కేంద్రాలతో హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం చుట్టుపక్కల గ్రామాలలో పోషకాహారం అంతరాలను భర్తీ చేసే ప్రయత్నం చేస్తున్నదని తెలిపారు.

## మూడువేల మంది మహిళలకు చీరల పంపిణీ



నందిగామ మండలంలోని మామిడిపల్లిలో మహిళలకు చీరలు పంచుతున్న బిజెపి నియోజకవర్గం నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

**నందిగామ సెప్టెంబర్12,ప్రభాతవార్త :**
ఆపదలో...సాపదలో, కష్టాల్లో ,కన్నీళ్లొచ్చిన నేనున్నానని ఆదుకునే పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి సేవా కార్యక్రమాల్లో వికసిస్తూ పాలమూరుకు వన్నెతెచ్చారు. విష్ణువర్ధన్ రెడ్డి అన్న రాఖీ రక్ష కార్యక్రమంలో భాగంగా మంగళవారం నందిగామ మండలంలోని ఈదులపల్లి శ్రీనివాసులు గూడ ,మోత్కులగూడ, మజిద్‌మామిడిపల్లి, మంచన్‌పాడ్ గ్రామాలలో సుమారు మూడు వేల మంది మహిళల కి చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ మండల బిజెపి అధ్యక్షుడు చెగు సుధాకర్, బిజెపి సీనియర్ నాయకులు విస్లావత్ మోహన్ సింగ్, కృష్ణ మోహన్, కుమార్, ప్రభాకర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, నర్సింహ్మా గౌడ్, శ్రీధర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, మల్లారెడ్డి, జగన్ రెడ్డి, కృష్ణయ్య, రాజు, అనంతయ్య, సాయి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న హఫీజ్

**జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 12,(ప్రభాతవార్త):**
గ్రామాల్లోని బీఆర్ఎస్ కార్యకర్తలు పార్టీ గెలుపుకోసం కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ హఫీజ్ అన్నారు. మంగళవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని గాలిగూడ, ధర్మ్య తాండాలలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేయాలని ఆయన పెర్కొన్నారు. ప్రభుత్వం నుంచి ప్రతి ఒక్కరికి లబ్ది చేకురుతుందని ఆయన అన్నారు. గ్రామాలు గతంలో ఎప్పుడు లేని విదంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. అనేక నిధులు వెచ్చించి గ్రామాలను సుందరంగ మారుస్తున్నట్లు ఆయన వివరించారు. పార్టీ కార్యకర్తలు ప్రతి పథకాన్ని ప్రజలకు వివరించాలని తెలిపారు. వచ్చే ఎన్నికలలో తమ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొండి యాదయ్య, రాములు, సంజీవరెడ్డి, రాంచంద్రయ్య, గోపాల్, గౌస్, గణేష్, జహంగీర్, అంజయ్య, నర్సింహులు, మోతిలాల్, రవియాదవ్, రాజు, చంద్రశేఖర్, వెంకటేష్, శ్రీనివాస్, పాండునాయక్, రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి దేవాలయానికి ఉప్పల ట్రస్ట్ విరాళం

**తలకొండపల్లి సెప్టెంబర్12,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని పాతకోట తండాలో ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా టైల్స్, సిమెంట్, ఇసుక, ఇటుక కోసం రూ.17వేల చెక్కును వెంకటేష్ తనయుడు అఖిల్ తండా వాసులకు అందజేశారు. ఈ సందర్బంగా తండా వాసులు జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాతకొటతండా సర్పంచ్ అలివేలు జిర్యా నాయక్, వార్డు మెంబర్స్ శ్రీను, పి.శ్రీను, గోపి, ధర్మ, కొర్ర తావుర్య సోముల నాయక్, తదితరులు పాల్గొన్నారు.





తలకొండపల్లిలో అధికారికి వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీ ,టీచర్లు, సిబ్బంది



సమ్మె కార్యక్రమంలో మాట్లాడుతున్న నర్సింహారెడ్డి



సమ్మెలో మాట్లాడుతున్న కురుమయ్య



యాచారంలో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు



కందుకూరులో అంగన్‌వాడీ కార్మికుల రస్తారోకో



సమ్మె నిర్వహిస్తున్న అంగన్‌వాడి సిబ్బంది.

## అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలి

**తలకొండపల్లి మండలంలో ....**

**తలకొండపల్లి సెప్టెంబర్12,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం ముందు మంగళవారం 2వ రోజు కొనసాగుతున్న అంగన్‌వాడీ ఉద్యోగుల నిరవధిక సమ్మెకు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గుమ్మడి కురుమయ్య ముఖ్యఅతిథులుగా హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... అంగన్‌వాడీ టీచర్స్‌ను ప్రభుత్వం తక్షణమే పర్మినెంట్ చేయాలని కనీస వేతనం రూ.26వేలు ,ఉద్యోగ భద్రత తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు యాదమ్మ, చంద్రకళ గిరిజ స్వరూప అనసూయ సువర్ణ దేవి మల్లమ్మ పద్మభూషణమ్మ, అనంతమ్మ, రాజలక్ష్మి, శైలజ, భాగ్యలక్ష్మి, పాల్గొన్నారు.

**జిల్లెడు చౌదరిగూడ మండలంలో..**

**జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 12,(ప్రభాతవార్త):** గల కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న అంగన్‌వాడి కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం పరిష్కారించాలని ఏఐటీయుసి జిల్లా ఉపాధ్యక్షుడు టంగుటూరి నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో అంగన్‌వాడి కార్యవర్తలు సమ్మెకు దిగారు. ఈ సమ్మెకు నర్సింహారెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గత 48సంవత్సరాల నుంచి ప్రభుత్వాలకు వెట్టి చాకిరి చేసుకుంటు వస్తున్న అంగన్‌వాడి కార్యకర్తలను పట్టించుకోకపోవడం విడ్డురమని అన్నారు. అంగన్‌వాడి కార్యకర్తలకు ప్రభుత్వం నెలకు రూ.26వేలు చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు మండల కార్యదర్శి గోపాల్, సువర్ణ, ఊర్మిళ, రాములమ్మ, రాంచంద్రమ్మ తదితరులు ఉన్నారు.

**ఆమనగల్లు మండలంలో...**

**ఆమనగల్లు, సెప్టెంబర్12, ప్రభాతవార్త:** తమ న్యాయమైన డిమాండ్‌లపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని అంగన్‌వాడీ టీచర్స్, ఆయాలు కోరారు. డిమాండ్‌లు నెరవేరే వరకు ఆంధోళన బాటలో కొనసాగుతామని వారు హెచ్చరించారు. ఐసీడీఎస్ ఆమనగల్లు ప్రాజెక్టు సంబంధించిన టీచర్లు, ఆయాలు సమ్మె మంగళవారం నాటికి రెండవ రోజుకు చేరింది. మండల పరిషత్ కార్యాలయం ఎదుట హైదరాబాద్-శ్రీశైలం రహదారి సమీపంలో చేపట్టిన సమ్మెకు సిఐటియూ మద్దతు ప్రకటించగా, జిల్లా నాయకులు గుమ్మడి కురుమయ్య సమ్మెకు హాజరై మద్దతు తెలిపారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుందన్నారు. చాలీచాలనీ జీతాలతో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు కుటుంబ పోషణ భారంగా ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని, వారి ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందన్నారు. కనీస వేతనం రూ. 26వేలు అందజేయాలని, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించాలన్నారు. గతంలో అంగన్‌వాడీ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు అనసూయమ్మ, పద్మ, అలివేలు, పున్న రాజ్యలక్ష్మి, కావేటి సంధ్య, లక్ష్మమ్మ, శాంతమ్మ, అలివేలు, రజిత, నాగశిరోపాణి, స్వరూప, సువర్ణ, అంజమ్మ తదితరులు ఉన్నారు.

**యాచారంలో మండలంలో...**

**యాచారం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త :** అంగన్‌వాడీ టీచర్ల సమస్యల పరిష్కారం కోసం తహసీల్దార్ కార్యాలయం ముందు అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం రెండవ రోజు కొనసాగింది. అంగన్‌వాడీలు నిరవధిక సమ్మె సందర్బంగా బతుకమ్మ ఆడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు తెలిపారు. ఈ సందర్బంగా సిఐటియు మండల కార్యదర్శి చందునాయక్ మాట్లాడుతూ తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా మండలంలోని అంగన్‌వాడీ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం నిరవధిక సమ్మె చేపట్టినట్లు తెలిపారు. అంగన్‌వాడీలను ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం నెలకు రూ. 26 వేలు ఇవ్వాలని, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ. 10 లక్షలు, హెల్పర్లకు రూ. 5 లక్షలు చెల్లించాలని, రిటైర్మెంట్ వయస్సు 60 సంవత్సరాలు నిర్ణయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ చందునాయక్, అంగ న్‌వాడీ టీచర్ ఆయాల నాయకులు యాదమ్మ, అండాలు, హేమలత, విజయలక్ష్మి, పద్మ, చాంద్ సుల్తానా, రాజ్యల క్ష్మి, విమల, రమణ, సుజాత పాల్గొన్నారు.

**కందుకూరు మండలంలో...**

**కందుకూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** తమ డిమాండ్ల సాధనకోసం అంగన్‌వాడీ వర్కర్‌లు చేపట్టిన సమ్మె రెండవ రోజుకు చేరుకుంది. కందుకూరు మండలంలో సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ సమ్మెలో బాగంగా మంగళవారం బారీసంఖ్యలో మండల కేంద్రానికి చేరుకున్న అంగన్‌వాడీ కార్మికులు మండల కార్యాలయం నుండి భారీ ర్యాలీ నిర్వహిచి మండలకేంద్రంలోని హైద్రాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై మానవహారం నిర్వహించి రస్తారోకో చేశారు. ఈ సందర్బంగా సిఐటియు నాయకులు బుట్టి బాలరాజ్ మాట్లాడుతూ... అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అయా గ్రామాల అంగన్‌వాడీ టీచర్‌లు అయాలు పాల్గొన్నారు.

**కడ్తాల్ మండలంలో...**

**కడ్తాల్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :** తమ డిమాండ్లను పరిష్కరించాలని కడ్తాల్ మండల కేంద్రంలో అంగన్‌వాడి టీచర్లు సిబ్బంది సమ్మె చేపట్టారు. వారు మాట్లాడుతూ ఉద్యోగ భద్రత కల్పించి 26 వేల కనీస వేతనాన్ని అమలు చేయాలని వారు కోరారు. అంగన్‌వాడి టీచర్లు సిబ్బంది చేస్తున్న నిరవధిక సమ్మెకు తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు ఎర్రోళ్ల రాఘవేందర్ సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో మైసిగండి వివేకానంద యువజన సంఘం అధ్యక్షుడు సభావత్ రమ్‌నాయక్, మూడరవి, అంగన్‌వాడి ఉద్యోగులు జ్ఞానేశ్వరి, భాగ్య, మంగమ్మ, అలివేలు, యాదమ్మ, సంగీత, సుగుణ, సుజాత, జయారెడ్డి, లీలావతి, నీలవేణి, నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## ఐక్యత ఆధ్వర్యంలో సిసి రోడ్డు నిర్మాణం

**ఆమనగల్లు, సెప్టెంబర్12, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమైయ్యాయి. ఐక్యత ఫౌండేషన్ వ్యవస్థాపకులు, కాంగ్రేస్‌నేత సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పనులను ప్రారంభించారు. సిసి రోడ్డు నిర్మాణ ఆవశ్యకతను గ్రామస్థులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిని గతంలో అభ్యర్థించగా అందుకు ఆయన ఐక్యత ఫౌండేషన్ ద్వారా హామి ఇచ్చారు. ఈమేరకు 6లక్షల వ్యయంతో నిర్మించతలపెట్టిన నూతన సిసిరోడ్డు పనులను ప్రారంభించారు. ఐక్యత చైర్మన్‌కు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ సమాజసేవే ధ్యేయంగా ఐక్యత సేవలు కొనసాగిస్తున్నట్లు రాఘవేందర్‌రెడ్డి అన్నారు. ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని, మౌళిక జవసతుల కల్పనతోపాటు యువతకు ఉపాధి మార్గం చూపడానికి ఐక్యత ఫౌండేషన్ కృషి చేస్తుందన్నారు. అలాగే పట్టణంలోని హనుమాన్ దేవాలయం ప్రహరీ నిర్మాణానికి సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి రూ.50 వేలు విరాళం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు మండ్లి రాములు, పట్టణ అధ్యక్షుడు మస్న మానయ్య, యూత్ అధ్యక్షులు అండేకర్ రాజశేఖర్, దుద్దు కృష్ణ, మైసయ్య, రవియాదవ్, గబ్బర్, ఐక్యత ఫౌండేషన్ చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.



సిసిరోడ్డు పనులు ప్రారంభించి గ్రామంలో పర్యటిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

## ప్రభుత్వ కళాశాల సొంత భవనాన్ని వెంటనే పూర్తి చేయాలి




ధర్నా నిర్వహిస్తున్న ఎన్ఎస్‌యుఐ నాయకులు, విద్యార్థులు

**ఆమనగల్లు, సెప్టెంబర్12, ప్రభాతవార్త:** అసంపూర్తిగా నిలిచిపోయిన ఆమనగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల సొంత భవన నిర్మాణ పనులు వెంటనే చేపట్టి విద్యార్థుల ఇబ్బందులు తొలగించాలని మండల ఎన్ఎస్‌యుఐ ఆంధోళన చేపట్టింది. మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో ఆంధోళన నిర్వహించారు. పట్టణంలోని జాతీయ రహదారిపై ర్యాలీగా బయలుదేరి తహశీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి ఆంధోళన చేపట్టింది. ఈసందర్భంగా ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు ఎండి ఫరీద్ మాట్లాడుతూ అసౌకర్యాల నడుమ కళాశాల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నా ప్రజాప్రతినిధులు ఎందుకు పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ప్రజాప్రతినిధులకు చిత్తశుద్ధి ఉంటే అసంపూర్తిగా ఆగిపోయిన కళాశాల భవన నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని విద్యార్థులతో కలిసి తహశీల్దార్ లలితకు ఫరీద్ అందజేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జాజిమొగ్గల మహేశ్, సిద్దు, అతీఫ్, శివ, రాజేశ్ తదితరులు ఉన్నారు.

## తపాల సేవలపై 14న అవగాహన సదస్సు

**ఆమనగల్లు, సెప్టెంబర్12, ప్రభాతవార్త:**
తపాలా(పోస్టాఫీసు) ద్వారా అందుతున్న సేవలపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు ఈనెల 14న ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అదనపు తపాలా అధికారి రవికుమార్ తెలిపారు. చిన్న మొత్తాల పొదుపులతోపాటు భీమా వంటి సేవలు పోస్టాఫీసు అందిస్తుందని ఆయన వివరించారు. సెప్టెంబర్14న ఆమనగల్లు పట్టణంలోని పోస్టాఫీసు వద్ద తపాలా ద్వారా అందుతున్న సేవలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ఖాతాదారులు, ఇతరులు అవగాహన సదస్సుకు హాజరై సేవలను తెలుసుకోవాలని సూచించారు.

## ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ క్యాంప్‌కు భారీ స్పందన

**- యువత అవకాశాలను సద్వినియోగించుకోవాలి : కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి**



దరఖాస్తులను తీసుకుంటున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

**మాడ్గుల, సెప్టెంబర్12, ప్రభాతవార్త:-**
యువత అందివచ్చిన ప్రతి అవకాశాలను సద్వినియోగించుకుని ముందుకు సాగాలని ఐకత ఫౌండేషన్ చైర్మెన్, కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మాడ్గుల మండలంలోని ఇర్విన్‌లో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పటు చేసిన ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ శిబిరాన్ని సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ యువత విద్యా, వైద్యం, ఉపాధి కల్పనే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. తన ఐక్యత ఫౌండేషన్ ద్వార యువతకు అనేక రంగాలలో అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలో ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ఉద్దేశంతో ఉచితంగా లైసెన్స్‌లు అందించేందుకు శిబిరాలు ఏర్పటు చేసినట్లు అయన తెలిపారు. మండలంలోని లైసెన్స్ లేని ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవలని కోరగా మండలంలోని లైసెన్స్ లేని వారు 2450 మంది దరఖాస్తు చేసుకున్నట్లు నిర్వకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దళపతిగౌడ్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, బొడ్డు యాదయ్య, మామిడిశివ, సలిం, సమీర్, కిరణ్, గోవర్ధన్, సైదులు, సూదిని జైపాల్‌రెడ్డి, గజ్జ సత్యంగౌడ్, గౌని సురేష్‌గౌడ్, గణేష్‌గౌడ్, రాంలాల్ నాయక్, సురేష్‌నాయక్, శ్రీను, శంకర్ నాయక్, శివగౌడ్, దేవేందర్‌గౌడ్, అన్నెపాక శేకర్, ప్రసాద్, సమీర్ పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



పీచు మొక్కలను తొలగిస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది

**షాబాద్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :**
గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రుద్రరం సర్పంచ్ స్వర్ణలతసతీష్‌యాదవ్ తెలిపారు. మంగళవారం షాబాద్ మండల పరిధిలోని రుద్రరం గ్రామంలో రోడ్డుకు ఇరువైపుల ఉన్న పీచు మొక్కలను తొలగించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... కురుస్తున్న వర్షాలకు గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామస్థులు తమ ఇంటి ఆవరణలో చెత్త, వర్షపు నీరు నిల్వకుండా చూడాలన్నారు. కురుస్తున్న వర్షాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని సూచించారు. గ్రామంలో మిగిలిపోయిన సమస్యలను దశలవారిగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

**కడ్తాల్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :**
కడ్తాల మండలానికి చెందిన గౌడసంఘం నాయకులు రావుల కృష్ణయ్య గౌడ్ అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న గౌడ సంఘం తాలూకా అధ్యక్షుడు అల్లాజీగౌడ్, సింగం బాలస్వామిగౌడ్, కిష్టయ్యగౌడ్ కుటుంబాన్ని పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ గౌడ సంఘం తరపున అన్ని విధాల ఆదుకుంటామని గౌడ సంఘం తరపున 5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో కల్వకుర్తి మండల అధ్యక్షుడు నిరంజన్‌గౌడ్, కడ్తాల్ మండల గౌడసంఘం అధ్యక్షుడు మాలె మల్లేష్‌గౌడ్, తాలూకా యువజన కార్యదర్శి కందికంటి రాజేందర్‌గౌడ్, గౌడ సంఘం పట్టణ అధ్యక్షుడు కందికంటి సుధాకర్‌గౌడ్, యాదయ్యగౌడ్, కేశవులుగౌడ్, శంకరయ్యగౌడ్ పాల్గొన్నారు.

## సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**-నేలతల్లి అధ్యక్షులు దేపావత్ చంటి**

**కడ్తాల్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :**
సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటుదాం అని నేలతల్లి అధ్యక్షులు దేపావత్ చంటి అన్నారు. మనకు స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలవుతుంది. కాని ఇప్పటివరకు స్వచ్ఛమైన గాలిని పీల్చలేకపోతున్నాము, మన ప్రపంచ జనాభా వచ్చేసి 8.1 బిలియన్ ప్రజలు, ఇందులో రోజులు పుట్టినరోజు జరుపుకునే వారు 17.7 మిలియన్ ప్రజలు, మనము ప్రతిరోజు కాకుండా మన పుట్టినరోజు ఒక్క మొక్క నాటితే చాలు రోజుకి 17.7 మిలియన్స్ మక్కలను నాటుతాము అప్పుడు అడవులు పెరిగి వర్షాలు కురుస్తాయని వారన్నారు. మనమందరము స్వచ్ఛమైన గాలిని పీల్చొచ్చు. ప్రతి ఒక్కరూ హాయిగా జీవించవచ్చు. అందుకు ప్రతి ఒక్కరు ఈ బిపి ఛాలెంజ్‌ను యాక్సెప్ట్ చేయండి, బిపి అంటే బర్త్‌డే ప్లాంట్, ఈ 4 సంవత్సరాలలో ఐదు లక్షల మొక్కలు మీ అందరి సపోర్టుతో విజయవంతంగా నాటగలిగాము, అంతేకాదు మరెన్నో మొక్కలు నాటుతాము ప్రతి ఒక్కరితో నాటిస్తాము ఇదే మన నేలతల్లి లక్ష్యం, నేలతల్లి అధ్యక్షులు చంటి అన్నారు. కార్యక్రమంలో కమిటి సభ్యులు పాల్గొన్నారు.




మొక్కలు నాటుతున్న నేలతల్లి సభ్యులు

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



**తలకొండపల్లి సెప్టెంబర్12,ప్రభాతవార్త :**
బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మాజీ జాతీయ బిసి కమిషన్ సభ్యులు ఆచారి పేర్కొన్నారు. మంగళవారం తలకొండపల్లి మండలంలోని బిజెవైఎం అదనపు రాష్ట్ర కార్యదర్శి నీలకంఠం పాండు గృహంలో మండల ముఖ్యనాయకులతో తల్లోజు ఆచారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....కేంద్ర ప్రభుత్వం పథకాలు ప్రజలకు వివరించారు. పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవి గౌడ్, కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శేఖర్ రెడ్డి, దుగ్గపూరం మండల ప్రధాన కార్యదర్శి హరికాంత్ పరమేష్ గోపాల్ కుమార్, శ్రీకాంత్, మహేష్, దుగ్గపూరం రవి, సంగనమోనీ శ్రీను యాదవ్, అభిషేక్ యాదవ్, బండి యాదయ్య శాంతకుమారి, దగ్గపూరం బాలకృష్ణ, మహేష్, శివ ఠాగూర్ నాయక్, ఏబివిపి నాయకులు క్రిష్ణ, భరత్ పాషా ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**-జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ పిలుపు**



నందిగామలో మాట్లాడుతున్న జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ ,తదితరులు

**నందిగామ సెప్టెంబర్12,ప్రభాతవార్త :**
కాంగ్రెస్ పార్టీ ఈనెల 17న తుక్కుగూడలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ పిలుపునిచ్చారు. మంగళవారం నందిగామ మండల కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కొమ్ము కృష్ణ మాట్లాడారు...శాసన సభ ఎన్నికల సమాయాత్తం కోసం కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న విజయభేరి సభను ఈ నెల 17న తుక్కుగూడ రాజీవ్ గాంధీ ప్రాంగణంలో నిర్వహిస్తున్నారని, ఈ మహాసభకు షాద్‌నగర్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ నేతృత్వంలో కార్యకర్తలు, అభిమానులు ఉప్పెనలా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ అధినాయకురాలు సోనియాగాంధీ, కాబోయే భావి ప్రధాని రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లీఖార్జున ఖర్గే, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డిలతో పాటు పలువురు కాంగ్రెస్ అగ్రశేణి ప్రముఖులు హాజరవుతారని చెప్పారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యయ్య, జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ బొమ్మగల్ల నర్సింహ్మా, తాలుక ఎస్సీ సెల్ కన్వీనర్ ఎర్రోళ్ల జగన్, నందిగామ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉమ్మెంతాల అంతయ్య ,మంకాల శ్రీశైలం, చెగూరు రాజశేఖర్, సి.మల్లేష్, సుధాకర్, శివ్వగల్ల సుమన్, తడకల జంగయ్య, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నిధులు విడుదల చేయాలని నిరసన

**జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 12,(ప్రభాతవార్త):** గ్రామ పంచాయితీలకు కేంద్రం నుంచి వస్తున్న 15వ ఆర్థిక సంఘ నిధులను విడుదల చేయాలని మండల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి యాదమ్మ అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా సభా ప్రారంబం అయిన తరువాతన కొంతమంది సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తమ గ్రామాలను నిధులు రావడం లేదని పోడియం ముందు బైటాయించి నిరసన తెలిపారు. గత 5నెలల నుంచి గ్రామ పంచాయితీ సిబ్బందికి జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. ఒక్కో సర్పంచ్‌కి 20లక్షల నుంచి 30లక్షల రూపాయలు రావాల్సి ఉందని వారు పెర్కొన్నారు. దీనికి స్పందించిన ఎంపిడిఓ మహెష్‌బాబు సర్పంచ్‌ల సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెల్తామని హామి ఇచ్చాడు. దీంతో వారు నిరసన విరమించారు. అనంతరం సమావేశం సాదసిదాగా కొనసాగింది. గ్రామాల అభివృద్ధి కోసం రావాల్సిన నిధులకు కోసం తమ వంతు కృషి చేస్తానని ఎంపిపి యాదమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసి బంగారు స్వరూప, వైస్ ఎంపిపి అశ్ర బేగం, ఎంపిఓ విజయ్‌కుమార్‌పాల్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



పోడియం ముందు బైటాయించిన సర్పంచ్‌లు, ఎంపిటిసిలు

## పేదింటి ఆడపిల్లలను ఆదుకోవడమే కోసమే కళ్యాణ లక్ష్మీ,షాదీముబారక్ : ప్రకాష్ గౌడ్


లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

**శంషాబాద్ సెప్టెంబర్12,ప్రభాతవార్త :**
పేదింటి ఆడపిల్లలను ఆదుకోవడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం కల్యాణలక్ష్మి,షాదీముబారాక్ పథకాల ద్వారా పేదలకు చేయూతను అందిస్తున్నదని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.శంషాబాద్ తహసీల్దార్ నాగమణి అధ్యక్షతన మంగళవారం జరిగిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు.శంషాబాద్ మున్సిపాలిటీకి 50మంది లబ్ధిదారులు మండలంలోని 61 మంది లబ్ధిదారులకు వీటిని అందజేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఏ పథకాన్ని రూపొందించిన పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని చేస్తుందని కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారాక్ ద్వారా ప్రతి ఏటా లక్షలాది మందికి లబ్ధి చేకూరుతుందని అన్నారు.పేదింటి ఆడపిల్లలకు పెళ్లిళ్ల చేయడంలో ఈ పథకం అండగా నిలుస్తుందని వివరించారు.ఇంత గొప్ప పథకాన్ని ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి కెసిఆర్‌ను ప్రజలు ఎప్పటికి మర్చిపోరని ప్రకాష్ గౌడ్ స్పష్టం చేశారు.మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మామహేందర్ రెడ్డి,ఎంపిపి జయమ్మ శ్రీనివాస్ ,నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేష్ గౌడ్,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడిగంటి చంద్రారెడ్డి,రెవిన్యూ ఇన్స్‌పెక్టర్లు సంజీవ,సునీత రెడ్డి,సీనియర్ అసిస్టెంట్ రామకృష్ణ,సర్పంచ్‌లు దేవిక జగన్ గౌడ్,కమ్మదనం సుజాత వెంకటేష్ గౌడ్,యాదయ్య గౌడ్,యాదగిరి,సింగిల్ విండో చైర్మన్ దవణాకర్ గౌడ్,కౌన్సిలర్లు చెన్నం అశోక్,మేకల వెంకటేష్ ముదిరాజ్,జహంగీర్ ఖాన్, వై.కుమార్,అమృత సుధాకర్ రెడ్డి,స్రవంతి శ్రీకాంత్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులు చైతన్యవంతులు కావాలి

**-తెలంగాణ రాష్ట్ర దీక్ష గురువు శ్రీ బోజు మహారాజ్ పిలుపు**


తాటిగడ్డ తండాలో గిరిజనులతో మాట్లాడుతున్న దీక్ష గురువులు

**నందిగామ సెప్టెంబర్12,ప్రభాతవార్త :**
మారుతున్న కాలంలో మారుమూల గ్రామీణ ప్రాంతంలో ఉన్న గిరిజనులు రాజ్యాంగబద్ధమైన హక్కుల సాధన కోసం సంఘటితం కావాలని తెలంగాణ రాష్ట్ర దీక్ష గురువు శ్రీ బోజు మహారాజ్ పిలుపునిచ్చారు.నందిగామ మండలం తాటిగడ్డ తండాలో గిరిజన దీక్ష గురువులు గిరిజనులతో మాట్లాడారు... మంచి సుగుణాలతో,మానవధర్మ సుత్రాలను పాటిస్తూ ఉత్తములుగా జీవించాలన్నారు.ప్రతి ఒక్కరూ దైవ భక్తి ,దేశభక్తిని కల్గి ఉండాలని సూచించారు.శ్రీజగదాంబమాత,శ్రీ సేవాలాల్ మహారాజ్‌లను పూజిస్తూ 21 లేదా 41 రోజులు మాలధారణ చేసి భగవంతుని కృపకు పాత్రులు అయినప్పుడే కటుంబంలో శాంతి,సౌభాగ్యాలు సంపూర్ణ ఆరోగ్యం ,సిరిసంపదలు కలుగుతాయన్నారు.భక్తిమార్గం ద్వారానే ముకినత మార్గమని ,సమస్తజీవుల పట్ల ప్రేమ,దయకలిగి ఉండాలని,చెడు వ్యసనాలను త్యజించాలని హితువు పలికారు.గిరిజనులు చైతన్యవంతులు అయినప్పుడే జీవితాలు వెలుగుతాయన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జెట్టావత్ రాజు నాయక్,దీక్ష గురువులు హేద్వే బావజీ టీక్యా భవజీ,రాందాసు నాయక్,జాంప నాక్,జెట్టావత్ లక్ష్మణ్ నాయక్,తదితరులున్నారు.

**నేడు పూడూరు మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం**
**పూడూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :**
ఈ నెల 13వతేదీ బుధవారం (నేడు) పూడూరు మండల పరిషత్తు సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిపి పూడుగుర్తి మల్లేశం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం 11 గంటలకు స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో జరుగు ఈ సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి హాజరు అవుతారని, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఎంపిటిసిలు,సర్పంచులు సకాలంలో హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## పర్యాద రామకృష్ణకు జాతీయ "విద్యారత్న" పురస్కారం


ఆహ్వాన పత్రాన్ని అందుకుంటున్న రామకృష్ణ

**తాండూరు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :**
వికారాబాద్ జిల్లా తాండూరుకు చెందిన విద్యావేత్త పర్యాద రామకృష్ణ జాతీయ విద్యారత్న పురస్కారానికి ఎంపికయ్యారు. బహుజన సాహిత్య అకాడమి జాతీయ కమిటీ 2023కు గాను జాతీయ విద్యారత్న పురస్కారానికి ఎంపిక చేశారు. స్వామి వివేకానంద, మహాత్మా జ్యోతిరావు పూలే, బిఆర్ అంబేద్కర్, అబ్దుల్ కలామ్ లాంటి అనేక మంది మహనీయుల ఆదర్శాలను, వారి ఆశయాలను వారి యొక్క భావజ్వాల వ్యాప్తికి కృషి చేస్తూ విద్యారంగంలో ఆయన చేస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు బహుజన సాహిత్య అకాడమి జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ తెలిపారు. ఈ పురస్కారాన్ని అక్టోబరు 15న దేశ రాజధాని ఢిల్లీలో జరిగే బహుజన రైటర్స్ జాతీయ కాన్ఫరెన్స్‌లో అందజేయనున్నట్లు వివరించారు. ఇందుకు సంబంధించిన ఆహ్వాన పత్రాన్ని హైదరాబాద్‌లోని బహుజన సాహిత్య అకాడమి జాతీయ కార్యాలయంలో సెలక్షన్ కమిటీ నేషనల్ చైర్మన్ నల్లా రాధాకృష్ణ విద్యావేత్త పర్యాద రామకృష్ణకు అందజేశారు. జాతీయ అవార్డుకు ఎంపికైన రామకృష్ణకు ఆయన మిత్రులు, శ్రేయోభిలాషులు, అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి తెలంగాణ అధ్యక్షులు మల్లేష్‌గౌతమ్, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

**గణేష్ మండపాల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి**
**శంకర్‌పల్లి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** గణేష్ పండుగ సందర్భంగా గణేష్ మండపాలను ఏర్పాటు చేసి అక్కడ ప్రతిష్టించే ప్రతి చిన్నా, పెద్ద విగ్రహాలు, మండపాల వివరాలను తాము పంపిన ఆన్‌లైన్ లింకు ద్వారా తమకు తాముగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని మోకిల పోలీస్ ఇన్‌స్పెక్టర్ నరేష్ కుమార్, శంకర్‌పల్లి ఎస్ఐ సంతోష్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. ఇలా నమోదు చేసుకున్న విగ్రహాలు, మండపాలకు అవసరమైన బందోబస్తు, భద్రత ఏర్పాట్లు కల్పించేందుకు పోలీసు శాఖకు వీలు కలుగుతుందని వారు వివరించారు. లింక్ ద్వారా వివరాలు నమోదు చేసుకున్న తర్వాత అందుకు సంబంధించిన ఒక సెట్ జిరాక్స్ కాపీలను కూడా సంబంధిత పోలీస్ స్టేషన్‌లో సమర్పించాలని సూచించారు. సకాలంలో ఈ సమాచారం ఇచ్చి సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ పార్టీ చేసేదే చెప్తుంది



**పరిగి సెప్టెంబర్12,ప్రభాతవార్త :**
కాంగ్రెస్ పార్టీ చేసేదే చెప్తుందని చెప్పిందే చేస్తుందని గుల్బర్గా ఎమ్మెల్యే అల్లం ప్రభు అన్నారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు...17వ తేది తుక్కుగూడలో జరిగే విజయభేరీని విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.తెలంగాణ జరిగే ఎన్నికలకు చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం ఇన్‌చార్జీగా తమను ఎఐసిసి కమిటీ నియమించిందన్నారు.బూత్ లెవెల్‌లో ఉండే కార్యకర్తలు ముఖ్యనాయకులు ఎన్నికల సమయంలో కలిసి కట్టుగా పనిచేయాలని కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో బూత్ స్థాయి కార్యకర్తలు పటిష్టంగా పనిచేయడం వల్లనే విజయం సాధ్యమైందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.అధిష్టానం తెలంగాణపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు.ఈ నెల 16, 17,18వ తేదిలో హైదరాబాద్ సిడబ్ల్యుసి మీటింగ్‌లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వం హైదరాబాద్‌లో మూడు రోజుల పాటు ఉంటుందని తెలిపారు.17వ తేది బహిరంగ సభ అనంతరం నియోజకవర్గానికి ఒక ఇంచార్జీ చొప్పున ఏఐసిసి నాయకత్వం రాబోతుందని ఆ రోజు కాంగ్రెస్ పార్టీ ప్రకటించబోయే 5గ్యారెంటీ స్కీమ్‌లను ప్రచారం చేస్తామని తెలిపారు.17వ తేది విజయభేరి సభకు ప్రతి బూత్ నుండి తరలిరావాలని కోరారు.అనంతరం పరిగి మాజీ ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ...17వ తేది తుక్కుగూడలో జరిగే కాంగ్రెస్ పార్టీ విజయభేరీ మహాసభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బ్లాక్‌వన్ అధ్యక్షుడు పార్థసారథి, బ్లాక్ బి అధ్యక్షుడు భరత్ కుమార్,పరిగి పట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డ పల్లి కృష్ణ,పరిగి మండల అధ్యక్షుడు బీమన్న గిరి పరుశరాము రెడ్డి,పుడురు మండల అధ్యక్షుడు సురేందర్ ,కుల్కచర్ల మండల అధ్యక్షుడు ఆంజనేయులు,చౌడాపూర్ మండల అధ్యక్షుడు అశోక్ కుమార్,దోమ మండల అధ్యక్షుడు విజయకుమార్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు అశోక్ కుమార్, ఆంజనేయులు,చిన్న నరసింహులు,నాయకులు,పాల్గొన్నారు.

## సమాగ్రాభివృద్ధే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం


షాదిఖానా మిగులు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్

**ఆమనగల్లు, సెప్టెంబర్12, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రంలో సమాగ్రాభివృద్దే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ అన్నారు. ప్రత్యేక రాష్ట్రంలో సంక్షేమాభివద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు నేడు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఆయన కొనియాడారు. మంగళవారం ఆమనగల్లు పట్టణంలో పర్యటించిన జైపాల్‌యాదవ్ మండలానికి మంజూరైన కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణి, దర్గా, షాదిఖానాల మరమ్మతుల పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. రైతు వేదిక భవనంలో తహశీల్దార్ లలిత అధ్యక్షతన జరిగిన కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివా స్‌రెడ్డి, మండల పరిషత్ వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, మండల రైతుబంధు సమన్వయ సమితీ అధ్యక్షుడు నిట్టనా రాయణలతో కలిసి ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా అలాగే రూ. 4లక్షలతో దర్గా మరమ్మతులు, రూ. 5లక్షల నిధులతో షాదిఖానా మిగులు పనులను మున్సిపాలిటీ చైర్మన్ రాంపాల్‌నాయక్, కౌన్సిలర్ బైకని యాదమ్మ శ్రీశైలంతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన ప్రభుత్వంపై ప్రశంసల జల్లు కురిపించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకం దేశంలో ఏరాష్ట్రం అమలు చేయడంలేదన్నారు. పేదింటి ఆడబిడ్డల వివాహానికి ప్రభుత్వం చేస్తున్న ఆర్థిక సహాయం ఆదర్శనీయమన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అనతికాలంలోనే ప్రగతి సాధించిందన్నారు.లబ్దిదారులకు అందజేశారు.కార్యక్రమంలో కమీషనర్ శ్యాంసుందర్, మండల పార్టీ అధ్యక్షుడు పొనుగోటి అర్జున్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ కమటం రాధమ్మవెంకటయ్య, సయ్యద్ ఖలీల్, అప్పం శ్రీను, సదర్ మాసూమ్, ఖాదర్, మల్లేశ్‌నాయక్, వస్పుల రంజిత్, కొమ్ము ప్రసాద్, ఖాదర్, బురాన్, పాష, జహంగీర్ ఉన్నారు.

## అవినీతి ఆరోపణలపై చర్చకు సిద్ధం..

**-పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి**


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, ఇతర నాయకులు

**వికారాబాద్,సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:**
ఎమ్మెల్యే అవినీతి ఆరోపణలపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తాము చర్చకు సిద్దమని, అవినీతి చేయలేమని ఎమ్మెల్యే, ఎమ్మెల్యే వర్గీయులు సిద్దమా అంటూ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి అధికార పార్టీ నేతలకు సవాల్ విసిరారు. మంగళవారం మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ నివాసంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ, సిద్దులూరు గ్రామ పరిధిలో గోనె ప్రతాప్‌రెడ్డి అనే వ్యక్తి భూమి కొనుగోలు చేస్తే..ఎమ్మెల్యే, అతని వర్గీయులు బెదిరింపులకు గురి చేసి రూ.30 లక్షలు వసూలు చేశారని ఆరోపించారు. ఈ విషయమై నిరూపించేందుకు బహిరంగ చర్చకు సిద్దమని అన్నారు. గత కొన్ని రోజులు క్రితం బీఆర్ఎస్ ముఖ్యనాయకులు సామ రాంచంద్రారెడ్డి ఎమ్మెల్యే తీరుకు విసిగి వేసారి కాంగ్రెస్ పార్టీలో వారి అనుచర వర్గంతో చేరడంతో బీఆర్ఎస్ నేతలకు గుబులు పుట్టి బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ రెడ్డి ల వ్యతిరేకి అని బీఆర్ఎస్ నాయకులు అనడం హాస్యాస్పదమని, తాను కూడా ఒక రెడ్డి నేనని, తనతో పాటు ఎంతో మంది కాంగ్రెస్‌లో రెడ్డి నాయకులు అంచెలంచెలుగా ఎదిగారని, వారి ఎదుగుదల కు కారణం గడ్డం ప్రసాద్ కుమార్ అని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే సర్వ మత సమ్మేళనం అని.. అన్ని కులాలు, అన్ని మతాలకు చెందిన నాయకులు ఉంటారని అన్నారు. పీఏసీఎస్ మాజీ చైర్మన్ కిషన్‌నాయక్ మాట్లాడుతూ, వెంటాపూర్ తాండ పరిధిలో ఉన్న పత్తి మిల్లు కంపెనీలో స్థానిక కౌన్సిలర్ కు రూపాయి ఇవ్వకుండా రూ.50 లక్షలు కంపెనీ ప్రొప్రైటర్ వద్ద నుంచి స్థానిక ఎమ్మెల్యే వసూలు చేశారని ఆరోపించారు. ఈ విషయంలోనే స్థానిక కౌన్సిలర్..చందర్ నాయక్ లకు అభిప్రాయ భేదాలు వచ్చాయంటూ తీవ్రంగా మండిపడ్డారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎస్.రాంచెంద్రారెడ్డి మాట్లాడుతూ, ఎమ్మెల్యే అనుచరులు ఎమ్మెల్యే మెప్పు పొందేందుకు తమపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే నే మొదటి అవినీతి పరుడని, మున్సిపల్ చైర్మన్ పదవి, పీఏసీఎస్ చైర్మన్ పదవులు కోట్ల రూపాయలకు అమ్ముకున్నాడని ఆరోపించారు. ఈ విషయమై తాము నిరూపించేందుకు చర్చకు సిద్దమని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యనారాయణ, జిల్లా నాయకులు రత్నారెడ్డి, వాహెద్‌మియా, ఆవుటి రాజశేఖర్, శివానంద్, అయ్యుబ్ అన్సారీ, కౌన్సిలర్ మురళి, నాయకులు చాపల శ్రీనివాస్, బందెల్లి, జంగయ్య, ఆంజనేయులు, పంది వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కుల్కచర్లలో మహిళా సర్వసభ్య సమావేశం

**-మహిళల అభ్యున్నతికి మహిళా సంఘాలు కృషి**
**-ఎపిఎమ్ శోభ,ఎంపిపి సత్యమ్మ హరిశ్చందర్**


సమావేశంలో మాట్లాడుతున్న మహిళా సమాఖ్య సభ్యులు,అధికారులు

**కుల్కచర్ల సెప్టెంబర్12,ప్రభాతవార్త :**
మహిళా ఈభివృద్ధి సాదికారతకు మహిళా సంఘాలు ఎంతో దోహదం చేస్తున్నాయని ఎంపిపి సత్యమ్మ హరిశ్చందర్,ఎపిఎయ్ శోభ అన్నారు.మంగళవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో 17వ సర్వసబ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2022,23 సంవత్సర కాలంలో నిర్వహించిన సామాజిక కార్యక్రమాలు మరియు ఆర్థిక కార్యక్రమాల గురించి సమావేశంలో వివరించారు.అనంతరం మహిళా సమాఖ్య ఆద్వర్యంలో ఎలక్షన్ పద్దతి ద్వార ఇసి సబ్యులను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమాంలో జడ్‌పిటిసి రాందాస్‌నాయక్,స్థానిక సర్పంచ్ సౌమ్య వెంకట్ రాంరెడ్డి,తహసీల్దార్ మురళీధర్,అగ్రికల్చర్ ఆఫీసర్ వీరాస్వామి,డిఆమ్‌జి ప్రవీణ్‌రెడ్డి,సిసిలు,వివోఎలు,ఇసి సబ్యులు మహిళ సమాఖ్య అద్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మహిళ క్లినిక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే


ఆరోగ్య మహిళ క్లినిక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

**ధారూర్ సెప్టెంబర్12,ప్రభాతవార్త :**
ధారుర్ మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం ప్రకటించిన ఆరోగ్య మహిళ క్లినిక్‌ను ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్,జడ్పిటిసి సుజాత వేణుగోపాల్ రెడ్డితో కలిసి మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతి మంగళవారం మహిళల కోసం ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహిస్తారు.మహిళలు అనేక ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అది దృష్టిలో పెట్టుకొని తెలంగాణ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. మహిళల సంక్షేమం కోసం ఇప్పటికే కెసిఆర్ కిట్,కళ్యాణ లక్ష్మీ వంటి పథకాలను అందిస్తున్న తెలంగాణ సిఎం ఇప్పుడు ఆరోగ్య మహిళ కార్యక్రమంతో మహిళల పక్షపాతిగా నిలిచారన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సుజాత వేణుగోపాల్ రెడ్డి, మండల వైద్యాధికారి డాక్టర్ సుష్మ,డాక్టర్ మాధవి,మండల సీనియర్ వేణుగోపాల్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్ కుమార్,రైతుబంధు అధ్యక్షుడు వెంకటయ్య, మండల ప్రధాన కార్యదర్శి అంజయ్య,మండల యూత్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, మండల సర్పంచ్ సంఘం అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,స్థానిక సర్పంచ్ చంద్రమౌళి, విద్యార్థి విభాగం అధ్యక్షుడు శశాంక్,టౌన్ యూత్ అధ్యక్షుడు మహేష్,యాత్ర గౌడ్, కావాలి అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.

**పేదలకు వరం కల్యాణలక్ష్మి పథకం**
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి,షాదీమూ బారాక్ పథకం పేదలకు వరం లాంటిదని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు.ధారుర్ మండల కేంద్రంలోని స్త్రీశక్తి భవన్‌లో లబ్ధిదారులకు మంజూరైన 33 లక్షల 3వేల 828 రూపాయలను 33 చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు.రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ,అభివృద్ధి దేశంలో ఎక్కడా కూడా ఇలాంటి మంచి పథకాలు లేవన్నారు.

## 'ఆరోగ్య మహిళా'లో 8 రకాల వ్యాధులకు చికిత్స: మంత్రి

**కీసర, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:**
మహిళల ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం 'ఆరోగ్య మహిళా' అనే కొత్త కార్యక్రమాన్ని అమలు చేస్తుందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. దమ్మాయిగూడ బస్తీ దవాఖానలో మంగళవారం ఆయన ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ పసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్‌తో కలిసి రిబ్బన్ కత్తిరించి ఆయన మహిళా క్లినిక్‌ను ప్రారంభించారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా 8 రకాల వ్యాధులకు సంబంధించిన చికిత్స అందిస్తారని మంత్రి తెలిపారు. మహిళల సంక్షేమం కోసం కేసీఆర్ కిట్, కళ్యాణలక్ష్మి వంటి పథకాలను అమలు చేస్తున్న సీఎం కేసీఆర్ ఆరోగ్య మహిళా కార్యక్రమం ప్రవేశపెట్టి మహిళా పక్షపాతిగా నిలిచారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 100 ఆరోగ్య మహిళా కేంద్రాలు ఏర్పాటు చేసి మహిళలకు మాత్రమే సేవలు అందిస్తున్నారని, గర్భిణీలకు 2 న్యూట్రిషియన్ కిట్లు ఇస్తారని తెలిపారు. బస్తీ దవాఖానాలో ప్రతి మంగళవారం 57 ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్స అందిస్తారని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాజీవ్‌గృహకల్పకాలనీలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్ (ఎన్ఏసీ) ద్వారా మహిళలకు శిక్షణ ఇచ్చి 30 కుట్టుమిషన్లు ఉచితంగా మంత్రి చేతుల మీదుగా అందించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎస్.రాజమల్లయ్య, ఎన్ఏసీ సంస్థ డైరెక్టర్ రాజిరెడ్డి, సత్యనారాయణ, క్రిష్ణారెడ్డి, డాక్టర్ సరిత, సాయిఆకాంక్ష, వెంకన్న, కౌన్సిలర్లు రామార ం శ్రీహరిగౌడ్, నాను నాయక్, నాగయిపల్లి సుజాత, కొత్త హేమలత, మంగల్‌పురి వెంకటేశ్, సంపన్‌బోల్ స్వప్న, పసుపతి రమేశ్‌గౌడ్, మాదిరెడ్డి నరసింహరెడ్డి, మోర మౌనిక, కోఆప్షన్ సభ్యులు షేక్‌షాదుల్, బిఆర్ఎస్ నాయకులు పసుపతి శ్రీకాంత్‌గౌడ్, మోర నరహరిరెడ్డి, కొత్త శ్రీనివాస్‌గౌడ్, కొత్త భాస్కర్‌గౌడ్, నాగాయిపల్లి శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.


దమ్మాయిగూడలో ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతున్న కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

## వినాయక చవితి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి

**- ఎసిపి శ్రీనివాస్**



వినాయక చవితి నవరాత్రి ఉత్సవ కమిటీలు ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించిన పోలీసులు

**కందుకూరు, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:**
జరుగబోయే వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా ఉత్సవ నిర్వాహకులు గ్రామ పెద్దలు చొరవచూపాలని మహేశ్వరం ఎసిపి బి శ్రీనివాస్‌సూచించారు. ఈ నెల 18 నుండి ప్రారంభమయ్యే వినాయకచవితి నవరాత్రి ఉత్సవాలపై మంగళవారం కందుకూరు మండలంలో ఉత్సవకమిటీలతోను అయా మత పెద్దలతోను ప్రజాప్రతినిధుతలతోను పీస్‌కమిటీలతోను ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. సిఐ విష్ణువర్ధన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అథిదిగా హజరైనఎసిపి శ్రీనివాస్ మాట్లాడుతు భక్తి శ్రద్దలతో జరుపుకునే గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రజలకు భక్తిని పెంచేదిగా అనందాన్ని పంచేదిగా ఉండాలన్నారు. దానికోసం ఉత్సవకమిటీలు పనిచేయాలన్నారు. గ్రామాల వారిగా జరుపుకునే వినాయక వేడుకలకు సంబందించి పూర్తి సమాచారాన్ని స్తానిక పోలీసులకు తెలియజేయాలన్నారు. ప్రత్యేక అనుమతులు తీసుకుని సౌండ్ బాక్స్‌లను ఏర్పాటు చేసుకోవాలని, విద్యుత్ పర్మిషన్ తీసుకోవాలని ప్రజలకు ఇబ్బందులుకల్గకుండా వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నియమిత సమయాల కనుగునంగానే కార్యక్రమాలను జరుపుకోవాలని సూచించారు. ఎలాంటి ప్రమాదాలకు తావులేకుండా మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. 9 రోజులపాటు జరిగే నవరాత్రి ఉత్సవాల సమాచారాన్ని, నిమజ్జనం ఏరోజు జరుపుతారు, ఎక్కడ జరుపుతారు, ఉత్సవనిర్వహక కమిటీ వివరాలు పోలీసులకు అందించాలని సూచించారు. శాంతిభద్రతలను కాపాడేలా ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా నిర్వాహకులు గ్రామ పెద్దలు చొరవచూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చేర్మెన్ యస్ సురేందర్‌రెడ్డి, ఎస్ఐలు నరేష్, శ్రవన్, తోపాటు అయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాల పండుగ

**-సర్పంచ్ గూడూరు లక్ష్మినరసింహారెడ్డి**


ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న సర్పంచ్ ఆలయ కమిటి సభ్యులు

**కడ్తాల్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :**
కడ్తాల్ గ్రామ పంచాయతీ పరిధిలో ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో నాలుగు రోజులపాటు జరిగే బోనాల ఉత్సవాలు అత్యంత అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని కడ్తాల్ సర్పంచ్ గూడూరు లక్ష్మినరసింహారెడ్డి తెలిపారు. మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల సందర్భంగా ఉదయం ఆలయంలో ఆలయ ఉత్సవ కమిటి సభ్యులు, గ్రామ పెద్దలతో కలిసి అమ్మవారి అభిషేక కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో వర్షాలు విరివిగా కురవాలని, పాడి పంటలతో గ్రామం కళకళలాడాలని, గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఆర్థికాభివృద్ధి చెందాలని, గ్రామ ప్రజలు పూర్తి ఆరోగ్యంతో ఉండాలని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నట్లు తెలిపారు. ప్రతిఒక్కరూ దైవభక్తితో బోనాల కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలంగాణ సంస్కృతికి విశిష్ట ప్రతీక బోనాలని తెలియజేశారు. కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ లాయక్ అలీ, కో ఆప్షన్ సభ్యుడు జాంగిర్‌బాబా, వార్డు సభ్యులు నరెందర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి గురిగళ్ల లక్ష్మయ్య, సత్యం యాదవ్,చేగురి రాములు,మల్లేష్‌గౌడ్,యాదగిరిరెడ్డి, మంకీ శ్రీను, ఎర్రోళ్ల రాఘవేందర్,యాదయ్యగౌడ్,శ్రీరాములు,జంగయ్య, చంద్రయ్య, ముత్తికృష్ణ, వెంకటయ్య, కొప్పుకృష్ణ, అంజి, నాగార్జున, రాజశేఖర్, కరుణాకర్ పాల్గొన్నారు.

## బార్డర్ పోలీస్ అధికారులతో సమావేశం

**-పాల్గొన్న జిల్లా ఎస్పీ కోటిరెడ్డి**



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
జిల్లా బార్డర్ పోలీస్ స్టేషన్ అయిన కర్నాటక రాష్ట్రం చెంగోల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కర్ణాటక పోలీస్ అధికారులతో ఇంటర్ డిస్ట్రిక్ట్ బార్డర్ మీటింగ్‌లో జిల్లా ఎస్పీ పాల్గొని మాట్లాడారు....తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల నేపథ్యంలో రెండు రాష్ట్రాల సరిహద్దులు కల్గిన పోలీస్ స్టేషన్ పరిధిలలో చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని జిల్లాలో మొత్తం 5 పోలీసు స్టేషన్ పరిధిలలో రెండు రాష్ట్రాలు సరిహద్దులు కల్గి ఉన్నాయని ఎలెక్షన్ సమయంలో ఎలాంటి అక్రమ డబ్బులు,మధ్యం రవాణాలు జరగకుండా నిరోధించాలని జిల్లాతో బార్డర్ కల్గి ఉన్న కర్ణాటక గ్రామాలలో ఎవరైనా రౌడీ షీటర్స్,నేరస్థుల ఉంటే వారిపైన పటిష్ట నిఘా పెట్టాలని వారి నుండి తెలంగాణలో జరిగే ఎలెక్షన్‌లలో ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ఉండుటకు బండోవర్ చేయాలని రాష్ట్రంలో ఎన్నికలు దగ్గరలో ఉన్నందున చెక్ పోస్ట్ ద్వారా గట్టి నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు.జిల్లాలో సరిహద్దులు కల్గిన గ్రామాలలో ఆకస్మికంగా సందర్శించి కార్డన్ సర్చ్‌లు,తనిఖీలు చేయాలని అన్నారు.ఎవరైనా తమ వ్యాపార రీత్యా ఇతర విషయాలకు డబ్బులు తీసుకెళ్లే వారు రసీదులు తప్పనిసరిగా తమ వెంట ఉంచుకోవాలని తెలిపారు.ప్రజలో అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చించోళీ సబ్ డివిజన్ అధికారి బస్వరాజ్, తాండూరు డిఎస్పీ శేఖర్ గౌడ్,కోడంగల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాములు,కరణ్ కోట్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాంబాబు,కరణ్ కోట్ ఎస్ఐలు కర్ణాటక రాష్ట్ర అధికారులు సిపిఐ చెంచోళ్లీ అంబ్రరీ ,చించోళీ పిఎస్ఐ హనుమంత్,మిరియాన్ పిఎస్ఐ ఏఎస్ పాటిల్,కుంచవరం పిఎస్ఐ వెంకటేష్,సిబ్బంది,పాల్గొన్నారు.